



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :19 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ సోమవారం- 20 -అక్టోంబర్- 2025


## హైదరాబాద్ మెట్రోలో కలకలం.. ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్!

హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం

మూసాపేట స్టేషన్‌లో బ్యాగ్ స్కానింగ్‌లో గుర్తించిన సిబ్బంది

బీహార్‌కు చెందిన మహ్మద్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

యువకుడిపై కేసు నమోదు చేసి విచారణ

గత నెలలో ఇదే స్టేషన్‌లో కత్తిపోట్ల ఘటన



హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మూసాపేట మెట్రో స్టేషన్‌లో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, బీహార్‌కు చెందిన మహ్మద్ అనే యువకుడు ఇక్కడి ప్రగతినగర్‌లో నివసిస్తూ ఓ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌లో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి మెట్రో రైలు ఎక్కేందుకు మూసాపేట స్టేషన్‌కు వచ్చాడు. ప్రవేశ ద్వారం వద్ద లగేజీ స్కానింగ్ కోసం మిగతా..2లో

## భారతీయులపై అమెరికా నేత విద్వేష వ్యాఖ్యలు

ఇండియన్లను అందరినీ బహిష్కరించాలన్న చాండ్లర్ లాంగేవిన్

సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన చాండ్లర్..

వైరల్ గా మారడంతో సర్వత్రా విమర్శలు

భారత సంతతి ప్రజల ఫిర్యాదుతో పామ్ బే సిటీ కౌన్సిల్ చర్యలు



భారతీయులు ఎవరూ అమెరికా గురించి ఆలోచించరని ఆరోపిస్తూ వారందరినీ వెనక్కి పంపించేయాలని అమెరికా రాజకీయ నేత చాండ్లర్ లాంగేవిన్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ భారత సంతతి అమెరికన్లతో పాటు అమెరికన్లలోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అమెరికాలో విద్వేషానికి చోటులేదని, చాండ్లర్ వ్యాఖ్యలు విద్వేషపూరితమైనవేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్లోరిడాకు చెందిన చాండ్లర్ మిగతా..2లో

## ఏపీ ప్రగతి కోసం NRIలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి: మంత్రి లోకేశ్




- రాష్ట్రానికి మేలు చేసే ఎలాంటి అవకాశాన్ని కూడా వదిలిపెట్టవద్దన్న మంత్రి నారా లోకేశ్
- ఆస్ట్రేలియాలోని తెలుగు డయాస్పోరా సమావేశానికి హాజరు

అమరావతి : ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆస్ట్రేలియా పర్యాటనలో భాగంగా తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందామన్నారు. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలని తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారని గుర్తుచేశారు. ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు.

# విశాఖ సదస్సుపై సీఎం

# చంద్రబాబు కొత్త వ్యూహం...

- నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- కేవలం ఒప్పందాలకే కాకుండా, విధానాల రూపకల్పనపై చర్చించాలని సీఎం ఆదేశం
- దావోస్ తరహాలో మేధోమథనానికి వేదికగా సదస్సు నిర్వహణ
- గూగుల్ రాకతో విశాఖ 'హ్యాపెనింగ్ సిటీ'గా మారిందని వ్యాఖ్య
- ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన
- సదస్సులో ఏపీ వనరులు, అవకాశాలపై ప్రత్యేక ప్రజంటేషన్




అమరావతి : విశాఖపట్నం వేదికగా నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సును సరికొత్త పంథాలో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడుల ఒప్పందాల (ఎంఓయూ)కే పరిమితం కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే విధానాల రూపకల్పనపై విస్తృత మేధోమథనానికి వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో ఇక్కడ కూడా పెట్టుబడిదారులు, విధానకర్తల మధ్య ఫలవంతమైన చర్చలు జరగాలని స్పష్టం చేశారు.

## తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...




- 'నయా నరకాసురుల'ను ప్రజలు ఓడించారంటూ పవన్ కీలక వ్యాఖ్యలు
- ఓటమి అక్కసుతో కొందరు ప్రజల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నారని ఆరోపణ
- అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- మహిళలు సత్యభామ స్ఫూర్తిని అందుకోవాలని సూచన
- పర్యావరణహితంగా, సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి

## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు'




బోగస్ ఓట్లతో ఎన్నికలు నిర్వహించడం నిజమైన ఓటర్లను అవమానించడమేనన్న ఠాక్రే

ఢిల్లీ : మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో 96లక్షల బోగస్ ఓట్లు నమోదైనట్లు ఆరోపించారు మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్? ఠాక్రే. వీటిని తొలగించకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా నిర్వహిస్తారంటూ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు.

## దోహా చర్చలు సఫలం.. పాక్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కాల్పుల విరమణ

పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం

ఖతార్ మధ్యవర్తిత్వంతో దోహాలో ఫలించిన ఇరు దేశాల చర్చలు

వారం రోజులుగా సరిహద్దుల్లో కొనసాగిన తీవ్ర ఘర్షణలకు ఫుల్ స్టాప్



ఢిల్లీ : సరిహద్దుల్లో వారం రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు ఎట్టకేలకు శాంతి బాట పట్టాయి. ఇరు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు ఖతార్ విదేశాంగ శాఖ ఈ తెల్లవారుజామున ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా డజన్ల కొద్దీ మరణాలకు, వందలాది మంది గాయపడటానికి కారణమైన సరిహద్దు ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఖతార్ రాజధాని దోహాలో టర్కీ సహకారంతో జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ముల్లా మహమ్మద్ యాఖూబ్, పాకిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ ఈ చర్చలకు


## యుద్ధం ఆపేయాలంటే పుతిన్ డిమాండ్ ..!

డొనెట్స్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగించాలన్న పుతిన్

2లో

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో శాంతి చర్చల్లో వెల్లడి

జపొరిజియా, ఖేర్సన్ ప్రాంతాలను తిరిగిచ్చేస్తామన్న రష్యా అధ్యక్షుడు



ఢిల్లీ : ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేయాలంటే డొనెట్స్క్ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వివరించినట్లు తెలుస్తోంది. రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ మధ్యవర్తిత్వం చేస్తున్న విషయం తెలిసిందే. శాంతి చర్చల్లో భాగంగా ఇరు దేశాధినేతలతో ట్రంప్ పలుమార్లు భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ కు ట్రంప్ ఇటీవల ఫోన్ చేయగా.. డొనెట్స్క్ తమకు అప్పగించాలని పుతిన్ డిమాండ్ చేశారని సమాచారం. ఉక్రెయిన్ కు చెందిన జపరోజియా, ఖేర్సన్ ప్రాంతాలను రష్యా బలగాలు ఇప్పటికే ఆక్రమించుకున్నాయి.

## నక్సల్స్ రహితంగా మారిన జిల్లాలకు మహర్దశ




- కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలతో దశాబ్దం క్రితం దేశంలో 125గా ఉన్న నక్సల్ ప్రభావిత జిల్లాలు..
- నేడు 11కు తగ్గాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
- మిగిలిన ఈ 11 జిల్లాలు కూడా త్వరలోనే నక్సల్ రహిత జిల్లాలుగా మారతాయని ఆశిద్దామని ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే

# కారణమన్న సీఎం రేవంత్

- కొంతమంది దొరల కోసమే ధరణిని తెచ్చారని తీవ్ర ఆరోపణ
- ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చామని వెల్లడి
- ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న ముఖ్యమంత్రి
- సర్వేయర్లు బాధ్యతగా ఉండి రైతులకు సాయం చేయాలని సూచన




ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను

హైదరాబాద్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు.

తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని

## మావోయిస్టులతో సంబంధాలు వెంటనే తెంచుకోవాలని స్పష్టీకరణ




- లేదంటే కేంద్ర ఏజెన్సీలతో బట్టబయలు చేస్తామని వ్యాఖ్య
- మావోయిస్టు నేత భూపతి లొంగుబాటు తర్వాత తాజా పరిణామం
- కొందరు నేతలకు మావోయిస్టులతో రహస్య ఒప్పందాలున్నాయని భూపతి ఆరోపణ
- 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని స్పష్టీకరణ

విజేత

సోమవారం- 20 -అక్టోబర్- 2025

మొదటి పేజి తరువాయి

## హైదరాబాద్ మెట్రోలో కలకలం..
## ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్!

తన బ్యాగును యంత్రంలో పెట్టగా, అందులో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమై బ్యాగును తనిఖీ చేయగా, అందులో 9 ఎంఎం బుల్లెట్ ఒకటి బయటపడింది. దీంతో షాక్‌కు గురైన భద్రతా సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, మహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మెట్రో అధికారుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఆ బుల్లెట్ యువకుడి వద్దకు ఎలా వచ్చిందనే కోణంలో పోలీసులు అతడిని విచారిస్తున్నారు. కాగా, గత నెలలో ఇదే మూసాపేట మెట్రో స్టేషన్‌లో ఓ యువతిపై ఆమె ప్రియుడు బ్లేడుతో దాడి చేసి గాయపరిచిన ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా ప్రయాణికుడి వద్ద బుల్లెట్ దొరకడంతో మెట్రో స్టేషన్లలో భద్రతా ఏర్పాట్లపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...

అమరావతి : దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా రాజకీయ ప్రత్యర్థులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నయా నరకాసురులను' ప్రజలు ప్రజాస్వామ్య యుద్ధంలో ఓడించారని, అయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు! దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండుగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ వస్తారు. తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు'

బోగస్? ఓట్లతో ఎన్నికలు నిర్వహించడం నిజమైన ఓటర్లను అవమానించడమే అవుతుందన్నారు. ఎంఎన్?ఎస్? పార్టీ బూత్? స్థాయి ఏజెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఓటర్ జాబితాను పరిశీలించి ఫేక్? ఓటర్లను కనిపెట్టాలని పార్టీ కార్యకర్తలను కోరారు. "ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది. రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని తెలిసింది. ముంబయిలో 8-10 లక్షల మంది, ఠాణె, పుణె, నాశిక్‌లో 8-8.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇదే జరిగింది. ఇలాగే ఎన్నికలు నిర్వహిస్తే అది ఓటర్లను, దేశాన్ని అవమానించడమే అవుతుంది. ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తే అధికార పార్టీలు కలత చెందుతున్నాయి. ఇది వారిని బాధపెడుతోంది."

**- రాజ్? ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు**

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే తొలుత ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని రాజ్ ఠాక్రే డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్లను చేర్చడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటోందని నేరుగా బీజేపీ పేరు ప్రస్తావించకుండా ఆరోపించారు. ఓటేసినా వేయకపోయినా మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని, ఇది ఎటువంటి ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎస్‌కు దారుణ ఫలితాలు రావడంపై స్పందించిన ఆయన, ఓటింగ్ ప్రక్రియే రాజీపడితే తమకు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎలా ఉంటారన్నారు. ఆ ఎన్నికల్లో అధికార పార్టీ ఎలా గెలిచిందో అందరికీ తెలుసని చెప్పారు. అంతకుముందు మహారాష్ట్రలో గతేడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకొన్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు ఆరోపణలు చేశారు. 2019-24 మధ్య మహారాష్ట్రలో 31 లక్షల మంది ఓటర్లు పెరిగితే, ఆ తర్వాత ఐదు నెలల్లోనే 41 లక్షలమంది పెరిగారని తెలిపారు. ఇటీవల కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ), ఎంఎన్ఎస్ తదితర ప్రతిపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.

## భారతీయులపై అమెరికా నేత విద్వేష వ్యాఖ్యలు

లాంగేవిన్ స్థానిక పామ్ బే సిటీ కౌన్సిల్‌కు చెందిన కన్జర్వేటివ్ నాయకుడు. ఈ వివాదాస్పద పోస్టు నేపథ్యంలో చాండ్లర్ పై పామ్ బే సిటీ కౌన్సిల్ చర్యలు తీసుకుంది. గత నెలలో ఓ భారతీయ ట్రక్ డ్రైవర్ చేసిన ప్రమాదంలో అమెరికన్ మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఈ వార్తను సోషల్ మీడియాలో పంచుకుంటూ.. అమెరికాలోని భారతీయులందరినీ వెంటనే బహిష్కరించాలని చాండ్లర్ పోస్ట్ చేశారు. భారతీయులు అమెరికాను అస్సలు పట్టించుకోరని, వారు మనల్ని ఆర్థికంగా దోచుకుంటున్నారని చాండ్లర్ తన పోస్టులో పేర్కొన్నారు. అమెరికా కేవలం అమెరికన్ల కోసమేనని మరో పోస్టులో వ్యాఖ్యానించారు. తన పుట్టిన రోజు సందర్భంగా చాండ్లర్ సోషల్ మీడియాలో పెట్టిన మరో పోస్టులో.. 'నా పుట్టినరోజు సందర్భంగా అమెరికాలోని ప్రతీ భారతీయుడినీ బహిష్కరించాలని కోరుకుంటున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను ట్యాగ్ చేశారు. చాండ్లర్ తన పోస్టుల్లో భారతీయులపై విద్వేషం వెల్లగక్కడంపై సిటీ కౌన్సిల్ కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. భారత సంతతి ప్రజలతో పాటు స్థానికులు కూడా పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో చాండ్లర్ ను కమిటీ నుంచి తప్పిస్తూ సిటీ కౌన్సిల్ చర్యలు తీసుకుంది. ఇకపై ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించింది.


## నక్సల్స్ రహితంగా మారిన జిల్లాలకు మహర్దశ: కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 19: మార్చి 31, 2026 నాటికి దేశంలో నక్సలిజం హింసను పూర్తిగా నిర్మూలించేందుకు మార్గం సుగుమం అవుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'లో భాగంగా వందలాదిమంది నక్సలైట్లు ముందుకు వచ్చి హింసా మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలిసిపోవడాన్ని తాను స్వాగతిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఇవాళ(ఆదివారం) హైదరాబాద్ లో కిషన్ రెడ్డి నక్సల్స్ అంశం, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి గురించి మాట్లాడారు. 'గత మూడు రోజుల్లోనే 300మందికి పైగా నక్సలైట్లు లొంగిపోయారు. పెద్దఎత్తున నక్సలైట్లు లొంగిపోవడం, అందులో ఎక్కువమంది తెలుగువారు ఉండటం ప్రత్యేక విషయం. ఇంతకాలం నక్సలిజం కారణంగా అనేక జిల్లాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. నేడు దేశమంతా దీపావళి వేడుకలు జరుపుకుంటున్న వేళ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు చీకటి నుంచి వెలుగు వైపు అడుగులు వేస్తుండటం చాలా సంతోషించదగ్గ విషయం' అని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలతో దశాబ్దం క్రితం దేశంలో 125గా ఉన్న నక్సల్ ప్రభావిత జిల్లాలు.. నేడు 11కు తగ్గాయి. మిగిలిన ఈ 11 జిల్లాలు కూడా త్వరలోనే నక్సల్ రహిత జిల్లాలుగా మారతాయని ఆశిద్దామని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. 'అంబేద్కర్ గారి రాజ్యాంగంలో హింసకు చోటు లేదు. అహింసా మార్గంలో ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసుకోవచ్చు. రక్తపాతం, హింస ద్వారా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమీ సాధించలేరనే సందేశం మరోసారి స్పష్టమయ్యింది.' అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. 'నక్సలైట్ల కారణంగా ఇంతకాలం ఆ ప్రాంతాలు(నక్సల్స్ ప్రభావిత) రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణానికి కూడా నోచుకోలేదు. కనీస మౌలిక వసతులు లేకుండా ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. నేడు నక్సల్ రహితంగా మారిన ఆయా జిల్లాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది.' అని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు.

## యుద్ధం ఆపేయాలంటే పుతిన్ డిమాండ్ ..!

ఈ భూభాగాలను తిరిగిచ్చేస్తామని పుతిన్ ఆఫర్ చేసినట్లు వైట్ హౌస్ వర్గాలను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ ఓ కథనం ప్రచురించింది. అయితే, ఈ కథనంపై ఇంతవరకు అటు క్రెమ్లిన్ కానీ ఇటు వైట్‌హౌస్ కానీ స్పందించలేదు.

## దోహా చర్చలు సఫలం..
## పాక్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కాల్పుల విరమణ



నాయకత్వం వహించారు. ఈ ఒప్పందం సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించనున్నట్లు ఖతార్ తెలిపింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య ఇంతటి తీవ్రస్థాయిలో ఘర్షణలు జరగడం ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచి తమ దేశంపై ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని, వాటిని తక్షణమే అరికట్టాలని పాకిస్థాన్ డిమాండ్ చేయడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. పాకిస్థానే తమ దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఐఎస్ సంబంధిత గ్రూపులకు మద్దతిస్తోందని ఎదురుదాడి చేసింది. సుమారు 2,600 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు దోహాలో కుదిరిన ఈ ఒప్పందం కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఏపీ ప్రగతి కోసం NRIలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి: మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. కేంద్ర సహకారం వల్ల గూగుల్ రాష్ట్రానికి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోందని చెప్పారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి పరిచయం చేసింది సీఎం చంద్రబాబేనని అన్నారు. ఆయన వయసు 75 ఏళ్లయినా 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ప్రవాసాంధ్రులంతా ఆయనకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ : "చాలా రాష్ట్రాల్లో డబులింజన్ సర్కార్లు ఉన్నాయి. కానీ ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. ఒక్క జూమ్‌కాల్‌తో ఆర్సెలార్ మిత్తల్ కంపెనీ ఏపీలో పెట్టుబడులకు అంగీకారం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు కోరగానే ప్రధాని మోదీ సహకరించారు. పవన్ కల్యాణ్ సహకారంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అన్నిరంగాల్లో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోంది. పోలవరం పనులు పూర్తిచేసి నీరందిస్తాం. రాష్ట్రానికి మేలు చేసే ఎలాంటి అవకాశాన్ని కూడా వదిలిపెట్టవద్దు.



ఆస్ట్రేలియా కంపెనీల్లో పనిచేసే తెలుగువారు ఏపీ అంబాసిడర్లలా పనిచేయాలి. మీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టే అవకాశముంటే మాకు చెప్పండి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం. పెట్టుబడుల కోసం పక్క రాష్ట్రాలతో చిన్న చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. నన్ను ఎన్నో మాటలు అంటున్నారు క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్తున్నా. రాష్ట్రాలు పరస్పరం పోటీ పడితేనే భారత్ గెలుస్తుంది" అని లోకేశ్ చెప్పారు. ఆ అజెండాలో ఏపీని చేర్చాలి : అంతకుముందు ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్ కేతో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు సహకరించాలని కోరారు. ఆస్ట్రేలియా-ఇండియా స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో ఏపీని చేర్చాలన్నారు. ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలన్నారు. "ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో ఏపీకి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తదుపరి సీఈవోల ఫోరం సెషన్‌లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలి. ప్రాధాన్యతా రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను అక్కడ ప్రదర్శిస్తాం" అని తెలిపారు. రోడ్ షోలలో పాల్గొననున్న లోకేశ్ : అయితే లోకేశ్ నేటి నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రాం'లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆ దేశ హై కమిషనర్ ఆహ్వానం మేరకు ఆయన అక్కడ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాల్ని సందర్శించి అధునాతన బోధనా పద్ధతుల్ని అధ్యయనం చేస్తారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం కోసం రోడ్ షోలలో పాల్గొననున్నారు. పలువురు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులతో చర్చలు జరిపి రాష్ట్రానికి ఆహ్వానించనున్నారు.

# విశాఖ సదస్సుపై సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం...

మొదటి పేజి తరువాయి

ఆదివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులతో కలిసి సదస్సు నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "సానుకూల పారిశ్రామిక విధానాలు ఉన్నప్పుడే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వస్తాయి. అప్పుడే రాష్ట్రంలో సంపద సృష్టి సాధ్యమవుతుంది. విశాఖ సదస్సును కేవలం పెట్టుబడులు ఆకర్షించే కార్యక్రమంగా చూడవద్దు. ఇది విజ్ఞానాన్ని పంచుకునే, భవిష్యత్ ప్రణాళికలను చర్చించుకునే ఒక మేధోమథన వేదికగా నిలవాలి" అని అన్నారు. ప్లీనరీ, బ్రేక్‌అవుట్ సెషన్ల ద్వారా వివిధ రంగాలపై లోతైన చర్చలు జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, అంతిమంగా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఏపీ టూ ఏఐ నినాదంతో ముందుకు**

రాష్ట్రంలో ఇటీవల గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామమని చంద్రబాబు పేర్కొన్నారు. "గూగుల్ రాకతో విశాఖ నగరం ఒక హ్యాపెనింగ్ సిటీగా మారింది. ఈ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి చిరునామాగా మార్చాలి. 'వన్ ఫ్యామిలీ వన్ ఏఐ' తరహాలో 'ఏపీ టూ ఏఐ' నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని అధికారులకు సూచించారు. ఈ సదస్సులో ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత, డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి భవిష్యత్ తరహా అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆదేశించారు. వీటితో పాటు లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, కోల్డ్ స్టోరేజీలు, అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలను కూడా చర్చనీయాంశాలుగా చేర్చాలని స్పష్టం చేశారు. సదస్సుకు దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సదస్సును ఒక అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. సదస్సులో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులు,



పెట్టుబడి అవకాశాలను వివరిస్తూ ప్రత్యేక ప్రజంటేషన్ సిద్ధం చేయాలని, 21వ శతాబ్దం భారత్‌దే అనే స్ఫూర్తిని అది ప్రతిబింబించేలా ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధుల కోసం హోం స్టే వసతి కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించడం గమనార్హం.

# బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

**హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల చేయూత అవసరం: సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ అభివృద్ధిలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా యాదవ సోదరులు ఎదురుచూస్తున్న సదర్ ఉత్సవాన్ని తమ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఆయన ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సమాజం పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి సహకారంతోనే నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలమని అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. "తెలంగాణ ప్రభుత్వంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర. వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పార్టీ అధిష్ఠానానికి సిఫార్సు చేస్తాను" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందుందని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రగతికి యాదవుల సహకారం ఎంతో అవసరమని, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో సదర్ ఉత్సవ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# మావోయిస్టులతో సంబంధాలు వెంటనే తెంచుకోవాలని స్పష్టీకరణ

మొదటి పేజి తరువాయి



తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులతో ఉన్న సంబంధాలను వెంటనే తెంచుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ రాజకీయ నాయకులు దీనిని ఒక హెచ్చరికగా పరిగణించండి. వేదికలపై ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ, తెరవెనుక సాయుధ గ్రూపులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వెంటనే తమ సంబంధాలను వదులుకోవాలి. లేదంటే వారిని బట్టబయలు చేస్తాం. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలు కేవలం మావోయిస్టు కేడర్‌తోనే ఆగిపోవు" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో గట్టిగా హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడుతున్న శక్తులను కేంద్రం కనికరం లేకుండా అణిచివేస్తుందని ఆయన తెలిపారు. "సమస్యలో భాగమైన వారు ఎంత పెద్దవారైనా సరే.. పక్కకు తప్పుకోండి. దేశ అంతర్గత భద్రత విషయంలో తప్పు వైపు నిలబడితే ఎంతటి ఉన్నత నాయకులైనా పతనం కాక తప్పదు" అని స్పష్టం చేశారు. ఇటీవల మహారాష్ట్రలో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఈ హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.6 కోట్ల రివార్డు ఉన్న భూపతి, మరో 60 మంది కేడర్‌తో కలిసి అక్టోబర్ 15న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకుల రహస్య అండతో మావోయిస్టు పార్టీలోని ఒక వర్గం పనిచేస్తోందని భూపతి పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. అంతర్గత కలహాల వల్లే మావోయిస్టు పార్టీ విచ్ఛిన్నమవుతోందని, గిరిజనులు, పేదల కోసం పనిచేయాలన్న ప్రాథమిక సిద్ధాంతం నుంచి పార్టీ పక్కకు జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు. నక్సలిజం పతనమవుతోందని బండి సంజయ్ గతంలోనే వ్యాఖ్యానించారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 1,785 మందిని అరెస్టు చేశామని, 477 మందిని మట్టుబెట్టామని ఆయన తెలిపారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## బిహార్ పాలిటిక్స్‌లో వారసుల జోరు- అన్ని పార్టీలది అదే పంథా!

బిహార్ రాజకీయాల్లో కీలకంగా మారిన వారసత్వ రాజకీయాలు- ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారసులు ఎవరెవరో తెలుసా?

ఏ రాష్ట్రం చూసినా ఏమున్నది గర్వ కారణం !! ఎన్నికలు వచ్చాయంటే చాలు రాజకీయ నాయకులు తమ వారసులు లేదా కుటుంబ సభ్యులను పోటీలో నిలుపుతారు. వారసత్వ రాజకీయాలకు తెరలేపుతారు. త్వరలో అసెంబ్లీ పోల్స్ జరగనున్న బిహార్?లో కుటుంబ రాజకీయాల ప్రభావం కాస్త ఎక్కువే. అందుకు ఏ రాజకీయ పార్టీ అతీతం కాదని చెప్పాలి. కండబలం, ధనబలం కలిగిన నేతల వారసులకు అసెంబ్లీ టికెట్లను అన్నీ రాజకీయ పార్టీలు ఇచ్చాయి. బిహార్?లోని ప్రధాన పార్టీలకు కుటుంబ రాజకీయాలే ముఖ్య ఆధారంగా నిలుస్తోంది. ప్రముఖ రాజకీయ కుటుంబాల వారసులు ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆ క్రమంలో బిహార్ ఎన్నికల బరిలోకి దిగుతున్న రాజకీయ వారసులు ఎవరు? ఈ విషయం గురించి ప్రధాన రాజకీయ పార్టీలు ఏం అంటున్నాయి? తదితర విషయాలు తెలుసుకుందాం.

రాఘోపుర్ నుంచి తేజస్వీ, తారాపుర్ నుంచి సామ్రాట్ చౌదరి

రాఘోపుర్ నుంచి ఆర్జేడీ తరఫున తేజస్వి యాదవ్ (రాష్ట్రీయ జనతాదళ్ చీఫ్ లాలూ ప్రసాద్ చిన్న కుమారుడు, రాజకీయ వారసుడు), తారాపుర్ నుంచి బీజేపీకి చెందిన సామ్రాట్ చౌదరి (మాజీ మంత్రి శకుని చౌదరి కుమారుడు), రఘునాథ్ పుర్ నుంచి ఆర్?జేడీకి చెందిన ఒసామా షాహాబ్ (గ్యాంగ్ స్టర్ నుంచి రాజకీయ నాయకుడిగా మారిన దివంగత మహ్మద్ షాబుద్దీన్ కుమారుడు) బరిలోకి దిగారు. ససారం నుంచి రాష్ట్రీయ లోక్ మోర్చాకు చెందిన స్నేహలత (ఆర్ఎల్ఎం అధినేత ఉపేంద్ర కుష్వాహా భార్య), ఝంఝార్ పుర్ నుంచి బీజేపీ తరఫున నీతీశ్ మిశ్రా (మాజీ సీఎం జగన్నాథ్ మిశ్రా కుమారుడు), ఇమామ్ గంజ్ నుంచి హెచ్ఏఎం తరఫున దీపా మాంఝీ (కేంద్రమంత్రి జితన్ రామ మాంఝీ కోడలు) పోటీలో ఉన్నారు. జన్? సురాజ్ పార్టీ తరఫున మోర్వా నుంచి జాగృతి ఠాకూర్ (లెజెండరీ సోషలిస్ట్ నాయకుడు కర్పూరి ఠాకూర్ మనవరాలు) పోటీలో ఉన్నారు. జేడీయూ తరఫున గైఘాట్ నుంచి కోమల్ సింగ్ (ఎల్?జేపీ ఎంపీ వీణా దేవి కుమార్తె) ఎన్నికల బరిలో దిగారు. జేడీయూ తరఫున నబీనగర్ నుంచి చేతన్ ఆనంద్ (ఎంపీ లవ్లీ ఆనంద్ కుమారుడు) తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. బీజేపీ తరఫున బంకిపుర్ నుంచి నితిన్ నబిన్ (బీజేపీ దివంగత నేత నబిన్ కిషోర్ సిన్హా కుమారుడు) బరిలో దిగారు. కమలం పార్టీ తరఫున దిఘా నుంచి సంజీవ్ చౌరాసియా (బీజేపీ సీనియర్ నేత గంగా ప్రసాద్ చౌరాసియా కుమారుడు) పోటీలో ఉన్నారు. ఆర్?జేడీ తరఫున షాపుర్ నుంచి రాహుల్ తివారీ (ఆర్?జేడీ సీనియర్ నాయకుడు శివానంద్ తివారీ కుమారుడు) తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. బీజేపీ తరఫున షాపుర్ నుంచి రాకేశ్ ఓజా (బీజేపీ సీనియర్ నేత విశేశ్వర్ ఓజా కుమారుడు), మొకామా నుంచి వీణా దేవి (ఆర్?జేడీ నేత సూరజ్ భాన్ సింగ్ భార్య), లాల్ గంజ్ నుంచి శివాని శుక్లా (ఆర్?జేడీ నేత మున్నా శుక్లా కుమార్తె) పోటీ చేస్తున్నారు. 'అన్ని పార్టీలు సైద్ధాంతిక, రాజ్యాంగ విలువలను పట్టించుకోవట్లేదు' రాజకీయ నేతల వారసులు, కుటుంబ సభ్యులు పాలిటిక్స్?లోని ప్రవేశించే విధానాన్ని చూస్తే, ఇప్పుడు అన్ని పార్టీలు సైద్ధాంతిక నిబద్ధతలు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాల గురించి పెద్దగా పట్టించుకోలేదని తెలుస్తోందని పట్నాలోని ఏఎన్ సిన్హా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్?కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వికాశ్ అభిప్రాయపడ్డారు. "తమవారు రాజకీయాల్లో స్థిరపడి ఉంటారు కాబట్టి వారసులు ఈజీగా పాలిటిక్స్?లోకి వచ్చేస్తున్నారు. వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు తమ గొంతుకను వినిపించాలి. గత 77 ఏళ్లుగా బిహార్?లో విద్యకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల కూడా ఇది జరుగుతోంది" అని వికాస్ పేర్కొన్నారు. "రాజకీయ నేతల వారసులు రాజకీయాల్లోకి ప్రవేశించే

# సంపాదకీయం

## తొలి ప్రభాతంలో ఆధునిక నేపాల్

మధ్య తరగతి, ఆంగ్ల భాషా ప్రావీణ్య, వృత్తి నిపుణుల కుటుంబాల నేపథ్యమున్న భారతీయులు తమ మాతృభూమేతర దేశాల గురించి తెలుసుకోదలిచినప్పుడు సర్వసాధారణంగా వారి ఆసక్తి పాశ్చాత్య దేశాల పైనే ఉంటుంది. సహజంగానే అమెరికా, ఇంగ్లాండ్‌లను వారు ఎక్కువగా ఇష్టపడతారు. అలాగే ఫ్రాన్స్, ఇటలీ కూడా భారతీయుల శ్రద్ధకు నోచుకుంటాయి. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే నేను ఆ పాశ్చాత్య దేశాల గురించి చాలా తెలుసుకున్నాను. అదృష్టవశాత్తు నేను పెరిగిన పరిసరాలు నాకు సమీపంలో ఉన్న ఇతర దేశాలపై శ్రద్ధాసక్తులను జనింపచేశాయి. నేను తొలుత ప్రస్తావించిన నేపథ్యం నుంచి వచ్చిన భారతీయులు సాధారణంగా ఈ సమీప దేశాల పట్ల ఉదాసీనవైఖరి చూపడం కద్దు. ఉత్తరాఖండ్‌లోని ఇతర ప్రాంతాలతో పాటు నా స్వస్థలం డెహ్రాడూన్ కూడా 18వ శతాబ్ది తుదినాళ్లలో నేపాల్ గూరా? రాజ్యం అధీనంలోకి వెళ్లాయి. గూరా?ల నుంచి ఉత్తరాఖండ్ ప్రాంతాలను స్వాధీనం చేసుకున్న బ్రిటీష్ వారి అనేక సైనిక పటాలాలకు డెహ్రాడూన్ ప్రధాన స్థావరంగా ఉండేది. ఆ సైనికులలో అత్యధికులు నేపాలీలు. ఈ కారణంగా డెహ్రాడూడ్‌లో ఉన్న సైనిక పటాలాల పేర్లలో 'గూరా?' అనే పదం తప్పనిసరిగా ఉండేది. నా బాల్యంపై నేపాలీ ప్రభావం విస్తృతమైనది, విస్మరించలేనిది. నేను చదివిన పాఠశాల, 1950ల్లో తమ స్వదేశం నేపాల్ నుంచి పరారై వచ్చిన కులీన రాణాలు స్థాపించింది. మా ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లే మార్గం పొడుగునా నేపాలీ భాషీయుల ఆవాసాలు ఉండేవి. క్రీడలలో నా తొలి ఆరాధ్యుడు నేపాలీ సంతతికి చెందిన ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ ఆటగాడు రామ్‌బహదూర్ చెత్రి. ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ ముగిసిన అనంతరం కలకత్తా నుంచి డెహ్రాడూన్‌కు వచ్చి మా బాబాయితో కలిసి ఏర్పాటు చేసిన క్రికెట్ క్లబ్‌ను ఆయనే నిర్వహిస్తుండేవారు. ఈ అనుబంధాల కారణంగా యవ్వనంలోను ఆ తరువాత నేను చాలాసార్లు నేపాల్‌ను సందర్శించాను. నా నేపాలీ స్నేహితులలో ఒకరు ఖాట్మండులో ఒక పత్రికా సంపాదకుడుగా ఉన్నాడు. ఈ అనుబంధాల కారణంగానే, నేపాల్ చరిత్రపై ఇటీవల ప్రచురితమైన '%చీవజఙ్ఖుశ్రీ అల్ ష్ట్రవ ాశీఅస్త్ర 1950%' చాలా ఆసక్తితో చదివాను. ప్రత్యోష్ అన్టా, లోక్‌రంజన్ పరజూలి, మార్క్ లైష్టీ ఈ విశిష్ట గ్రంథ సంపాదకులు. రాణాల పాలన నుంచి నేపాల్ విముక్తమైన అనంతర కాలంలో ఆ హిమాలయ రాజ్యంలో సంభవించిన మార్పులను ఈ పుస్తకంలోని వ్యాసాలు వివరించాయి. 19వ శతాబ్దంలో నేపాల్ రాజకీయాలను శాసించిన రాణాలు స్వతంత్ర ఆలోచనా ధోరణులను, సృజనాత్మక స్వేచ్ఛను పూర్తిగా నియంత్రించారు. రాణాల పాలనా శృంఖలాల నుంచి బయటపడిన తరువాత నేపాల్‌లో చోటుచేసుకున్న సాంస్కృతిక వికాసాన్ని, సామాజిక మార్పులను ఈ పుస్తకం విపులీకరించింది. ఖాట్మండులోని చరిత్రాత్మక టీ దుకాణం 'తిలౌరి మైలాకో పసల్' గురించి ప్రవాస్ గౌతమ్ రాసిన కథనం ఈ పుస్తకంలోని మొదటి వ్యాసం. తేనేటి సేవనం సంప్రదాయ నేపాలీ సంస్కృతిలో భాగం కాదు. ప్రపంచ యుద్ధాలలో సుదూర దేశాలకు వెళ్లిన గూరా? సైనికులు తమకు అలవాటయిన తేనీటి సేవనాన్ని మాతృభూమికి పరిచయం చేశారు. ప్రస్తావిత టీ షాప్‌కు ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలతో పాటు ఫుట్‌బాల్ క్రీడాకారులు, వారి అభిమానులు నిత్యం వస్తుండేవారు. రాజకీయ పరిణామాల గురించి చర్చించేందుకు, తమ ఉద్యమ కార్యకలాపాలను నిర్ణయించుకునేందుకు ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలు 'తిలౌరి మైలాకో పసల్'కు వచ్చేవారు. ఇక ఫుట్‌బాల్ ఆటగాళ్లు, మ్యాచ్‌కు ముందు, మ్యాచ్ అయిపోయిన తరువాత విధిగా అక్కడకు వస్తుండేవారు. ఫుట్‌బాల్ మ్యాచ్‌లతో పాటు సినిమాల గురించి వారు మాట్లాడుకునేవారని గౌతమ్ రాశారు (ఖాట్మండులో సినిమా థియేటర్లు 1950ల తొలినాళ్లలో ప్రారంభమయ్యాయి). ఖాట్మండు లోయలోని ఇతర ప్రదేశాలలో టీషాప్‌ల వలే కాకుండా 'తిలౌరి మైలాకో పసల్' కస్టమర్లలో అన్ని కులాలవారు ఉండేవారు. దుకాణ యజమానులు అయిన సోదరులు ఉదార భావాలు ఉన్న ప్రగతిశీలురు. అది వారికి వ్యాపార లబ్ధిని సమకూర్చింది. అయినప్పటికీ సంప్రదాయ సామాజిక వివక్షలు కొనసాగుతూనే ఉండేవి. అగ్ర కులాల విద్యావంతులు ఆ విశాల టీ షాప్ లోపల రుచికరమైన తేనేటిని సేవిస్తుండగా కింది కులాల శ్రామికులు సాధారణంగా దుకాణం వెలుపలే టీ తాగి వెళ్లిపోతుండేవారు. 1950ల్లో ఆర్థికాభివృద్ధే ప్రధాన లక్ష్యమయిన తరుణంలో నేపాలీల ఆలోచనలను 'బికాస్' లేదా అభివృద్ధి భావన అమితంగా ప్రభావితం చేసిందని బన్దన గ్యావలీ తన వ్యాసంలో పేర్కొన్నారు. పొరుగున ఉన్న భారత్, వలసపాలన నుంచి విముక్తి పొందుతున్న అనేక ఆసియా, ఆఫ్రికన్ దేశాల వలే నేపాల్ కూడా మరిన్ని రహదారులు, మరిన్ని ఫ్యాక్టరీలు, విద్యుదుత్పాదన కేంద్రాలకు, మహానగరాల నిర్మాణానికి ఆరాటపడింది. వాటిని సమకూర్చుకోవడమే 'అభివృద్ధి' అని విశ్వసించింది. పెట్టుబడిదారీ అనుకూల, సామ్యవాద అనుకూల వర్గాలు రెండిటికీ ఇటువంటి దార్శనికతే కలిగి ఉండేవి. కాకపోతే పెట్టుబడిదారీ విధాన అనుకూలురు మార్కెట్ ఆధారంగానే అటువంటి అభివృద్ధి సిద్ధిస్తుందని విశ్వసించేవారు. సామ్యవాద సానుకూలురు కార్మికవర్గ రాజకీయ పక్షం నాయకత్వంలోని ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే సర్వతోముఖ అభివృద్ధి సాధ్యమని వాదిస్తుండేవారు (బన్దన ప్రస్తావించని ఒక విశేషం ఉన్నది. 1950ల్లోను, ఆ తరువాయి దశాబ్దంలోను అటు నేపాల్‌లోను,

# చైనా కండబల ప్రదర్శన



రెండో ప్రపంచ యుద్ధంలోనూ, జపాన్ దురాక్రమణను ప్రతిఘటించటంలోనూ విజయం సాధించి ఎనిమిది దశాబ్దాలవుతున్న సందర్భంగా బుధవారం తియనాన్మెన్ స్క్వేర్‌లో నిర్వహించిన సైనిక పరేడ్‌లో చైనా తన రక్షణ పాటవాన్ని ప్రదర్శించటం కన్నా బలప్రదర్శనకు ప్రాధాన్యమిచ్చింది. వ్యూహాత్మక అణ్వస్త్రాలు తన దగ్గరున్నాయని, ఇక రాబోయేదంతా తన యుగమేనని చాటదల్చుకున్నట్టుంది. 1949లో ప్రజా రిపబ్లిక్‌గా ఏర్పడింది మొదలు ఆ దేశం పదేళ్లపాటు ఏటా ఇలాంటి ఆర్భాటాన్ని ప్రదర్శించేది. ఎందుకో ఆ తర్వాత ఆపి, తిరిగి 1984లో పునరుద్ధరించింది. ప్రస్తుత అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆ పరేడ్‌ను విక్టరీ డే ఉత్సవంగా మార్చారు. ఈ తరహా పరేడ్‌లకు విదేశీ అతిథుల్ని పిలవటం అందరూ పాటించే ఆనవాయితీ. అయితే చైనా ఒక్కసారి 1959లో మాత్రమే దాన్ని పాటించింది. మళ్లీ అరవై ఆరేళ్ల తర్వాత ఇన్నాళ్లకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. వారిద్దరే కాదు... చైనా సన్నిహితులుగా ముద్రపడిన ఇరాన్, పాకిస్తాన్ తదితర దేశాల నుంచి కూడా అధినేతలు హాజరయ్యారు. ఈ పరేడ్‌ల సంప్రదాయం ఎవరు మొదలెట్టారోగానీ ఇందులో ప్రదర్శించేవన్నీ మారణాయుధాలు. ఈసారి పరేడ్‌లో చైనా వంద రకాల మారణాయుధాలను ప్రదర్శించింది. యుద్ధతంత్రాన్ని సమూలంగా మార్చగల ఆయుధాలే అందులో ఎక్కువ. సంప్ర దాయ యుద్ధంలోనూ, కొత్త తరహా యుద్ధంలోనూ తమ దరిదాపుల్లోకి రాగలవారెవరూ లేరని చైనా చెప్పదల్చుకున్నట్టు స్పష్టంగా కనబడుతోంది. పొరుగునున్న తైవాన్ దురాక్రమణకు ఇదొక రిహార్సల్ కావొచ్చన్న అనుమానాలు అందరిలో ఉన్నాయి. తైవాన్ జోలికెళ్తే అమెరికా దాడికొస్తుందన్న సంశయం చైనాకుండేది. కానీ ఉక్రెయిన్‌పై కత్తిగట్టిన పుతిన్ ముందు అమెరికా, పాశ్చాత్య దేశాలు నిస్సహాయులుగా మిగిలిన వైనం చూశాక తానూ తైవాన్‌లో ఆ మాదిరి ప్రయత్నం చేయొచ్చని చైనా భావిస్తూండవచ్చు. ఈ పరేడ్ ద్వారా చైనా దాన్నే చెప్పదల్చుకుందా? రేడ్‌లు చూసి తమ దేశం శక్తిమంతంగా తయారైందని, శత్రువులు వణుకు తున్నారని సంబరాలు చేసుకునేవారు అన్ని దేశాల్లోనూ కనబడతారు. కానీ క్షణాల్లో భూమండలాన్ని భస్మీపటలం చేయగల శక్తి తమకున్నదని చాటుకోవటంలో ఉండే ఆనందమేమిటో సామాన్యులకు అర్థం కాదు. అణ్వస్త్రాన్ని మొదటగా ఉపయోగించబోమని చైనా మొదటినుంచీ చెబుతోంది. కానీ అది ప్రదర్శించిన అణు జలాంతర్గామి తీరు చూస్తుంటే ఆత్మరక్షణ కాదు... ఎదురుదాడికి చైనా సంసిద్ధమైందన్న అభిప్రాయం కలుగుతుంది. చడీచప్పుడూ లేకుండా, అమెరికా గూఢచర్యానికి దొరకకుండా ఏ ఖండంలోని సాగర జలాల్లోనైనా దాన్ని మోహరించ వచ్చంటున్నారు. నీటి అట్టడుగున ఎంత దూరమైనా దూసుకెళ్లగల డ్రోన్లు, 2000 కిలోమీటర్ల శ్రేణిలోని విమాన వాహక నౌకలను ధ్వంసం చేయగల వైజె%-%21 హైపర్‌సోనిక్ క్షిపణి వగైరాలను పరేడ్‌లో ప్రదర్శించింది. శబ్దవేగం కన్నా పదిరెట్ల వేగం దీని సొంతం. ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియాకు ముప్పు ముంచుకురాగలదన్న అనుమానంతో అమెరికా అతి జాగ్రత్తలు తీసుకునేది. ఇకపై దానికి జపాన్ రక్షణ బాధ్యత అదనం. ఇప్పటికే జపాన్ తీరం పొడవునా టైఫూన్, తోమహాక్, ఎస్‌ఎం%-%6 క్షిపణుల్ని మోహరించింది. ప్రపంచం గుర్తుపట్టలేనంతగా మారిపోతోంది. జరుగుతున్న పరిణామాలన్నీ ఉద్రిక్తతలను మరిన్ని రెట్లు పెంచేవే. చైనా పరేడ్ కూడా అటువంటిదే. ప్రపంచశాంతికి దోహదపడతామని ఒకపక్క చెబుతూ కండబలాన్ని ప్రదర్శించటం సరికాదన్న స్పృహ కూడా ఆ దేశానికి లేకపోయింది. ఆహ్వానించిన షీ జిన్‌పింగ్‌తోపాటు అతిథులుగా వచ్చిన పుతిన్, కిమ్‌లు కూడా నియంత లక్షణాలు పుణికిపుచ్చుకున్నవారు. ఎన్నికలు లేకుండానో... బూటకపు ఎన్నికల ద్వారానో అధికారంలోకొచ్చినవారు. వీరికి జనమన్నా, వారి భద్రతన్నా ఏం పట్టింపు ఉంటుంది? సుంకాల యుద్ధంలో తలమునకలై అన్నిటినీ గాలికొదిలిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... జిన్‌పింగ్, పుతిన్‌లు ఉమ్మడిగా అమెరికాపై కుట్ర సాగిస్తున్నారని ఆరోపించారు. కనుక రాగల రోజుల్లో అమెరికా కండబల ప్రదర్శన అందరూ చూడాల్సి రావొచ్చు.

# పేదింటి మహిళలు పిల్లల్ని కనే యంత్రాలా?



అద్దెగర్భం లేదా సరొగసి అనేది వైద్యరంగంలో ఒక విప్లవం. అనారోగ్య సమస్యలు, ఇతర కారణాల వల్ల సంతానం కలగని దంపతులకు ఇదొక వరం. కానీ, కొందరి ధనాశ మూలంగా సరొగసి విధానం ఒక వ్యాపారంగా మారిపోవడం బాధాకరం. కమర్షియల్ ఫెర్టిలిటీ సెంటర్లు రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తుండటం ఈ పరిస్థితికి అద్దం పడుతున్నది. ధనవంతులు, గ్లామర్ ఫీల్డ్‌లో పనిచేసే మహిళలు అద్దెగర్భాలతో పిల్లల్ని కనడం ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. వారి అవసరాన్ని, పిల్లలు లేని దంపతుల నిస్సహాయతను తమకు అనుకూలంగా మార్చుకుంటున్న కొన్ని కమర్షియల్ ఫెర్టిలిటీ సెంటర్లు డబ్బులను ఎరగా చూపి నిరుపేద మహిళలను బిడ్డలను కనే యంత్రాలుగా మారుస్తున్నాయి. మన దేశంలోని మహిళల అమాయకత్వం, పేదరికం, చట్టాల్లోని లొసుగుల మూలంగా దేశ, విదేశీ జంటలు మన దేశాన్ని సరొగసి కోసం ఎంచుకుంటున్నాయి. దీన్ని నియంత్రించడానికి 2015లో సరొగసి రెగ్యులేషన్ బిల్లును తీసుకురాగా, అనేక సవరణలు, మార్పుల తర్వాత 2021లో ఇది ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం వివాహితులైన దంపతులు మాత్రమే సరొగసి ద్వారా సంతానాన్ని పొందడానికి అర్హులు. గర్భాన్ని అద్దెకిచ్చే మహిళ ఆ దంపతులకు బంధువై ఉండాలి. శుక్రకణం, అండం ఎవరిదో వారే చట్టబద్ధమై తల్లిదండ్రులు అవుతారు. వైద్య ఖర్చులు, పోషణ సౌకర్యాలు తప్ప మరే విధమైన ఆర్థిక లావాదేవీలు ఈ ఒప్పందంలో ఉండకూడదు. సరొగసి ద్వారా బిడ్డను కన్న మహిళకు ఆ సంతానం మీద ఎలాంటి హక్కులు ఉండవు.ఒకవేళ సరొగసి తల్లి అండ ప్రదాత అయి ఉంటే, కోర్టు ద్వారా ఆమె విజిటింగ్ హక్కును పొందవచ్చు. జన్మించిన బిడ్డకు అంగవైకల్యం లేక మానసిక వైకల్యం, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్టయితే వారి బాధ్యత తల్లిదండ్రులదే అవుతుంది తప్ప, గర్భాన్ని ఇచ్చిన తల్లిది కాదు. గర్భాన్ని అద్దెకు ఇచ్చే మహిళ వయసు 23-35 ఏండ్ల మధ్య ఉండాలి. వివాహిత అయి ఉండాలి. అంతకుముందు కనీసం ఒక బిడ్డకు తల్లి అయి ఉండాలి. ఆమె తన జీవిత కాలంలో ఒకసారి మాత్రమే గర్భాన్ని అద్దెకు ఇవ్వాలి. సరొగసి నియంత్రణ చట్టం-2021 ప్రకారం అద్దె గర్భాన్ని ఆశించే దంపతులు పురుషులకు 25-55 ఏండ్లు, స్త్రీలకు 25-50 ఏండ్లలోపు ఉండాలి. అవివాహితులు, ట్రాన్స్‌జెండర్స్ అనర్హులు. 2025 చట్ట సవరణ ద్వారా వితంతువులు అర్హులవుతారు. వారికి అంతకుముందు సహజమైన, దత్తత లేక సరొగసి బిడ్డలు ఉండకూడదు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తులకు రూ.10 లక్షల జరిమానా, పదేండ్ల శిక్ష పడుతుంది. భారతదేశంలో అత్యధిక జనాభా ఉండటమే కాదు, నిరక్షరాస్యత, పేదరికం, వెనుకబాటుతనం, మత విశ్వాసాలు, కుల కట్టుబాట్లు కూడా ఇక్కడ ఎక్కువే. పై కారణాల వల్ల చిన్న వయసులోనే మన దేశంలో వివాహాలు జరుగుతాయి. వివాహ వయస్సు స్త్రీలకు 18 ఏండ్లు, పురుషులకు 21 ఏండ్లు అని చట్టం చెప్తున్నప్పటికీ, 40 శాతం బాల్యవివాహాలు జరుగుతున్నాయని గణాంకాల ద్వారా తెలుస్తున్నది. అందుకే చిన్న వయసులోనే పిల్లల్ని కనడం సర్వసాధారణం. సంతానోత్పత్తికి అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నప్పటికీ మన దేశంలో సంతానలేమి సమస్యలతో ఉన్న వారి సంఖ్య 10-15 శాతం ఉంది. పట్టణ ప్రాంతాల్లో ఇది మరింత ఎక్కువగా 15-20 శాతంగా ఉంది. 2.75 కోట్ల మంది సంతానలేమితో బాధపడుతున్నట్టు ఓ అంచనా. తెలంగాణలో ఈ సంఖ్య 25.7 శాతంగా ఉన్నది. మానవ సహజ స్వభావాన్ని, బలహీనతలను, కోరికలను లాభాలుగా మార్చుకునే పెట్టుబడిదారీ సంస్కృతిలో సరొగసి ఒక వ్యాపారంగా మారింది. మన దేశంలో ఢిల్లీ తర్వాత అత్యధిక ఫెర్టిలిటీ కేంద్రాలున్న నగరం హైదరాబాదే. ఐవీఎఫ్, ఐయూఐ తదితర ప్రయత్నాల తర్వాత దంపతులను సరొగసి వైపు మళ్లించి రూ.20-30 లక్షల వరకు వసూళ్లు చేస్తూ ఈ వ్యాపారాన్ని లాభసాటిగా నడిపిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రాలెన్నో ఉన్నాయి. అయితే, బాధితుల ఫిర్యాదుల మేరకు విచారణ జరపడం, నిందితులను అరెస్టు చేయడం తప్ప, పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. ఆయా కేంద్రాల చట్టబద్ధత గురించి, ఫెర్టిలిటీ పేరుతో జరుగుతున్న చైల్డ్, ఉమెన్ ట్రాఫికింగ్‌పై నియంత్రణ లేకపోవడంతో ఈ వ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నది. ఈ మధ్య వెలుగులోకి వచ్చిన సృష్టి ఫెర్టిలిటీ వ్యవహారంతో దీనిపై మళ్లీ అందరి దృష్టి మళ్లింది. గతంలో కూడా కరీంనగర్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లోనూ ఇలాంటి ఉదంతాలు వెలుగు చూశాయి. ఈ అద్దెగర్భాల వ్యాపారాన్ని అరికట్టకపోతే అనేక సామాజిక, నైతిక, కుటుంబ సమస్యలు తలెత్తుతాయి. ప్రభుత్వం, మహిళా, శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, సంబంధిత అధికారులు, పోలీసులు ఇప్పటికైనా అప్రమత్తమై ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి.

# ఒక్క యూరియా బస్తా కోసం!



రాగాలు తీసిన రైతన్న నేడు గాయాలపాలాయెనే/ రాజోలే బతికిన రైతన్న నేడు దారి లేనోడాయెనే/ నాడు పచ్చాని పంటల్లో నెలవంక తీరు నిలిసిన రైతన్న/ వాడిపోయి నేడు రాలిపోతున్నాడు ఎవ్వరి పాపమన్నా/ దేశానికి తిండి పెట్టేటి రైతు చేతులెత్తి వేడుకుంటుండు నేడు/ ఒక్క యూరియా బత్త కోసం పడిగాపులు గాస్తున్నడు/ తన పంటను బతికించగా అయ్యో తండ్లాట బడుతున్నడు%ౌ%' %-% రచయిత, గాయకుడు మానుకోట ప్రసాద్ రచించి, పాడిన ఈ గాథ తెలంగాణ రైతుల వ్యథను కళ్లకు కడుతున్నది. యూట్యూబ్‌లో విడుదలైన రెండు రోజులకే సుమారు లక్ష మంది వీక్షించిన ఈ పాట ఇప్పుడు రైతులందరి నోట నానుతుండటం రాష్ట్రంలో అన్నదాతలు పడుతున్న గోసకు అద్దం పడుతున్నది. రైతన్నకు పంటంటే ప్రాణం. ఆరుగాలం శ్రమించి సాకిన పంటను అన్నదాత కన్నబిడ్డోలే చూసుకుంటడు. కన్నబిడ్డలను పస్తులుంచైనా సరే, తన కుటుంబం కడుపు నింపే భూతల్లి కడుపు నింపుతడు తొలుత. అందుకే ఎరువులు లేక ఎర్రబారి కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న పంటకు ఊపిరిపోసేందుకు తన ఊపిరిని సైతం పణంగా పెడుతున్నడు. లైన్లలో నిలబడ్డోళ్లు రైతులే కాదని దబాయిస్తున్న కాంగ్రెస్ పాలకుల నిందలను మోస్తున్నడు. పోలీసుల దెబ్బలను కాస్తున్నడు. రక్తపు బొట్టు చిందించైనా పంటకు బువ్వ పెట్టాలని తెగిస్తున్నడు. నెల రోజులుగా రాత్రనక, పగలనక, ఎండనక, వాననక లైన్లలో నిలబడ్డ రైతులో నేడు సహనం చచ్చి, సాహసం పుట్టింది. ఓపిక నశించి, తెగువ పురుడుపోసుకుంది. అందుకే ఇప్పుడు తెగబడుతున్నడు. నమ్మించి నట్టేట ముంచిన సర్కారును నిలదీస్తున్నడు. క్యూ లైన్లలో నిలబడలేక, రోడ్లపైకి వచ్చి లొల్లి చేస్తున్నరని బరితెగించి మాట్లాడుతున్న ఏలికలపై పోరాటానికి బరిగీస్తున్నడు. రక్తం చిందినా, నెత్తురు పారినా వెరవడం లేదు. పంట కోసం రక్తం చిందించడానికైనా, నెత్తురు కళ్లజూడటానికైనా సిద్ధమంటున్నడు. ఒకప్పుడు భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన రైతన్న, నేడు ఆ భూమిలో పండే పంట కోసం పోరు సల్పుతున్నడు. నాడు ప్రత్యేక తెలంగాణ అస్తిత్వం కోసం వలస పాలకులపై రాళ్లెత్తిన మానుకోట, నేడు తన అస్తిత్వానికే ముప్పు తెస్తున్న స్వరాష్ట్ర పాలకుల వైఖరిని నిరసిస్తూ మరోసారి రాళ్లెత్తింది. ఎరువుల దుకాణం ముందు నిప్పుపెట్టి అన్నదాతల గుండెల్లో మండుతున్న ఆగ్రహ జ్వాలల సెగను పాలకులకు తగిలేలా చేసింది. దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు పంటను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పాలనలో దొంగలా మారి ఎరువులు దోచుకునే పరిస్థితి వచ్చింది. ఓట్లేసిన పాపానికి పాలకులను ఏమీ అనలేక అన్నదాత తన చెప్పులతో తానే కొట్టుకునే దుస్థితి వచ్చింది. దీనంతటికి కారకులెవరు? దేశంలో 28 రాష్ట్రాలున్నాయి. కానీ, తెలంగాణ కర్షకులే యూరియా కోసం ఎందుకు కష్టాలు పడుతున్నరు? మన పక్కనున్న ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆఖరికి అత్యధిక వరి పండించే పంజాబ్ రాష్ట్రంలోనూ అన్నదాతలు పంటపొలాల్లోనే కనిపిస్తున్నరు. కానీ, మన తెలంగాణలో మాత్రం పొద్దటి నుంచి రాత్రి దాకా ఎరువుల కోసం ఎందుకు పడిగాపులు కాస్తున్నరు? అక్కడే రాత్రంతా ఎందుకు కావలి కాస్తున్నరు? ఈ పాపం కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలకులది కాదా? దేశంలో 28 రాష్ట్రాలున్నాయి. కానీ, తెలంగాణ కర్షకులే యూరియా కోసం ఎందుకు కష్టాలు పడుతున్నరు?ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆఖరికి అత్యధిక వరి పండించే పంజాబ్ రాష్ట్రంలోనూ అన్నదాతలు పంటపొలాల్లోనే కనిపిస్తున్నరు. కానీ, మన తెలంగాణలో మాత్రం పొద్దటి నుంచి రాత్రి దాకా ఎరువుల కోసం ఎందుకు పడిగాపులు కాస్తున్నరు? అక్కడే రాత్రంతా ఎందుకు కావలి కాస్తున్నరు? ఈ ఏడాది ఎగువన కురిసిన వర్షాలకు కృష్ణా నది పరీవాహక ప్రాంతంలోని రిజర్వాయర్లన్నీ ముందుగానే నిండాయి. జూలై నెలలోనే కృష్ణమ్మ సంద్రానికి ఉరకలెత్తింది. దీంతో గతానికి భిన్నంగా రాష్ట్రంలో ముందే సాగు జోరందుకున్నది. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే 1.20 కోట్ల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగైనట్టు అధికారిక లెక్కలు చెప్తున్నాయి. నిరుడు ఇదే సమయానికి తెలంగాణలో 91.21 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట సాగైంది. అంటే ఈ ఏడాది సుమారు 28 లక్షల ఎకరాలకు పైగా ఎక్కువ భూమి సాగులోకి వచ్చింది. ఇందులో అత్యధికం వరి పంటేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ లెక్కన సుమారు 10.48 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని వ్యవసాయ నిపుణుల అంచనా. కానీ, మొద్దునిద్ర పోయిన కాంగ్రెస్ సర్కార్ ఎవుసాన్ని గాలికొదిలేసింది. ముందస్తు ప్రతిపాదనలు పంపించి, కేంద్రం నుంచి యూరియా సకాలంలో తెప్పించడంలో హస్తం ప్రభుత్వం విఫలమైంది. దానికితోడు పుట్టుకతోనే తెలంగాణపై కక్ష పెంచుకున్న కేంద్రంలోని బీజేపీ సర్కార్, మరింత వివక్ష చూపించింది. దీంతో రైతులు నేడు రోడ్డున పడ్డారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌కు విరుద్ధంగా కేంద్రం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించింది. ఇందులో ఆగస్టు నాటికి 8.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి పంపించాల్సి ఉంది. కానీ, తెలంగాణ రైతులపై సవతి తల్లి ప్రేమ అయినా చూపించడానికి మనస్కరించని కేంద్ర ప్రభుత్వం 5.12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే పంపించింది. అంటే, ఆగస్టు నాటికి సుమారు 3.18 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్టు లెక్క. చోటేభాయ్-బడేభాయ్ కలిసి పన్నిన ఈ కుట్రలో తెలంగాణ రైతాంగం బలైంది. ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర పాలకులు ఒకరిపై మరొకరు నెపం నెడుతూ తప్పించుకోవాలని చూస్తున్నారు. యూరియా కొరత లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పగా, ఆపరేషన్ సిందూర్ కారణంగా చైనా నుంచి సకాలంలో యూరియా అందలేదని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు పొంతన లేకుండా మాట్లాడారు. ముగిసిందో, లేదో తెలియని ఆపరేషన్ సిందూర్‌కు యూరియాకు అసలు ఏం సంబంధం? ఒకవేళ అదే నిజమైతే ఆ వైఫల్యానికి ఎవరు కారణం? మరోవైపు యూరియా కొరత లేదని బుకాయిస్తూనే, రైతులకు లైన్లలో నిలబడే ఓపిక లేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పగా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరియా అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పడం హాస్యాస్పదం. రెండేండ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్ పోరుకు, యూరియాకు ముడిపెట్టడమంటే మోకాలికి, బోడిగుండుకు ముడిపెట్టినట్టే. వాస్తవానికి, రాష్ట్రవ్యాప్తంగా లైన్లలో కనిపిస్తున్న వారందరూ చిన్న, సన్నకారు రైతులే. వారంతా పోట్లాడేది ఒక్క బస్తా యూరియా కోసమే. పెద్ద ఆసాములు, భూస్వాములు ఎక్కడా లైన్లలో నిలబడ్డ దాఖలాలు లేదు. మరి వారికి యూరియా ఎక్కడి నుంచి వస్తున్నది? ఇక్కడే అసలు మతలబు ఉంది. రాష్ట్రానికి వస్తున్న యూరియాలో సింహభాగం ఇటు బీజేపీ, అటు కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారు.

అక్షర విజేత
సోమవారం- 20 -అక్టోబర్- 2025

# తెదేపా రామకృష్ణ మృతి పార్టీకి తీరని లోటు





మైలవరం,(అక్షర విజేత) : విజయవాడ రూరల్ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు,తెలుగుదేశం పార్టీ న్యాయవాది లాయర్ పజ్జూరు రామకృష్ణ మృతి,పార్టీకి తీరని లోటని జంపాల సీతారామయ్య పేర్కొన్నారు.మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో ఆదివారం జరిగిన లాయర్ రామకృష్ణ దశదిన కర్మకు,రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి జంపాల సీతారామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. పజ్జూరు రామకృష్ణ చిత్రపటానికి జంపాల సీతారామయ్య, స్థానిక పార్టీ కార్యకర్తలు తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శవాన్ని కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన వివేకానంద సేవా సమితి సభ్యులు



ప్రత్తిపాడుబీఏలేశ్వరం(అక్షర విజేత) : మండలం ఎర్రవరం గ్రామంలో అవుట్ చెక్ పోస్ట్ వద్ద చాలా కాలం నుంచి కత్తుల కృష్ణ (68) అనాధ సాధువు బిక్షం ఎత్తుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.కత్తుల కృష్ణ ఆదివారం ఉదయం ఆకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. ఈ మేరకు అనాధ సాధువును వివేకానంద సేవా సమితి సభ్యులు ఖననం నిమిత్తం ఏర్పాట్లు చేయగా, సాధువు మరణించాడని అనేక సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్టు చేయగా, రాజమండ్రిలో నివాసం ఉంటున్న కత్తుల కృష్ణ మరణించాడు అనే వార్త తెలుసుకుని కూతురు యాళ్ల సుజాత,అల్లుడు సత్యనారాయణ ఎర్రవరం గ్రామం చేరుకుని కత్తుల కృష్ణ సాధువును రాజమండ్రి తీసుకుని వెళ్లారు.ఈ కార్యక్రమంలో వివేకనంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు,సభ్యులు కడలి సత్యనారాయణ,సారా శ్రీను,రాజు,అడపా శివ,కానిస్టేబుల్ రాజు,పల్లి వాసు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభ సూచనలతో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ని కలిసిన ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర కమిటీ సభ్యులు



ప్రత్తిపాడు:(అక్షర విజేత) : కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఆంధ్రా భద్రాద్రి కమిటీ సభ్యులు చాట్ల పుష్పారెడ్డి,తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ,పత్రి రమణ,గోగుల వెంకటేశ్వరరావు (బుజ్జి),అనంతపల్లి శ్రీను,వెలుగూరి హరేరామ్,పచ్చారి ప్రసాద్,నేతి శ్రీనివాసరావు,చిలకమర్తి వీరభద్రం తదితరులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ని కలిసి ఆంధ్రా భద్రాద్రి క్షేత్రాన్ని సందర్శించాలని,ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులని ఫోటోలు ద్వారా ఆయనకు వివరించి,ప్రభుత్వ నిధులు కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర పర్యటనకు త్వరలోనే వస్తానని,స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో చర్చించి ప్రభుత్వం ద్వారా వెంటనే నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,అలాగే క్షేత్ర నిర్మాణానికి తన వంతు సహాయంగా సొంత నిధులు కూడా కేటాయిస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.

# సామాజిక న్యాయపథంలో అలుపెరుగని సేవలు

**ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్**

**గుంటూరులో ఆత్మీయ అభినందన సభ**

**కార్యక్రమంలో పాల్గొన్న శుభాకాంక్షలు తెలిపిన: రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ**



చిలకలూరిపేట (అక్షర విజేత) : సామాజిక న్యాయపథంలో నిబద్ధతతో అంచలంచెలుగా సేవలు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌ను గుంటూరు పట్టణంలో ఆయన మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గుంటూరు మెడికల్ కాలేజి ఎదురుగా ఉన్న ఏపీఎన్జీజీవోస్ ( రిక్రియేషన్ హాల్‌లో ఆదివారం నాడు ఆత్మీయ అభినందన సభ జరిగింది.ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, అభిమానులు హాజరై చైర్మన్ జవహర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మర్యాదపూర్వకంగా చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, దళితుల హక్కుల పరిరక్షణ దిశగా కొత్తపల్లి శామ్యూల్ జవహర్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. "దళిత వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి అభ్యున్నతికి ఎస్సీ కమిషన్ చైర్మన్ కృషి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆయన మరింతగా దళిత జాతికి సేవ చేయాలని ఆకాంక్షించారు."సభకు హాజరైన ఇతర నాయకులు, ప్రముఖులు కూడా చైర్మన్ జవహర్ సేవలను కొనియాడారు. కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ, దళితుల హక్కులు, సంక్షేమం కోసం కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, సామాజిక న్యాయం కోసం తన పోరాటం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు

# డి.కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రాకర్స పంపిణీ



గోపాలపట్నం(అక్షర విజేత) : దీపావళి సందర్భంగా వైఎస్సార్ సిపి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి,డికె ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి లక్ష్మి కిరణ్ శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ దీపావళి ని అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు, ముందుగా తన పార్టీ క్యాంపు కార్యాలయంలో దీపావళి క్రాకర్సు పంపిణీ చేశారు, కార్యక్రమంలో షేక్ రమణ,కాళ్ల మురళి,తులసి,ఉమా, త్రినాథ్, రాంబాబు,ఆసి లక్ష్మి, శంకర్రావు,సాయి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగళగిరిలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ప్రమాణ స్వీకారంబీ

## మంత్రి భరత్ ముఖ్య అతిథిగా హాజరు



మంగళగిరి-(అక్షర విజేత) : మంగళగిరి సికే కన్వెన్షన్ సెంటర్‌లో నేడు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దేవతి భగన్నారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రితో పాటు, స్థానిక నాయకులు, సమాజ ప్రముఖులు, కుల నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మంత్రి భరత్ ప్రసంగంలో మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నారా లోకేష్ లాంటి నాయకులు దొరకడం నిజమైన వరమని ప్రశంసించారు.గతంలో వైసీపీ ప్రభుత్వం కేటాయించిన గుర్తింపు మాత్రమే, వాస్తవ అభివృద్ధి లేకపోవడం వల్ల ఆర్యవైశ్య కార్పొరేషన్ నిధులు మంజూరు చేయకపోవడం, సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోవడం వల్ల ఆర్యవైశ్య కులానికి అన్యాయం జరిగిందని మంత్రి భరత్ గుర్తు చేశారు. "అనేక కులాల, కార్పొరేషన్లు నామమాత్రమే ఏర్పడగా, ఆర్యవైశ్య కార్పొరేషన్ అభివృద్ధిలో వెనుకబడ్డింది" అని ఆయన పేర్కొన్నారు.కానీ ఈసారి, కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్య కులానికి పెద్దపీట కల్పిస్తూ, నిజమైన అభివృద్ధికి దారి తీస్తుందని, ఇతర కుల కార్పొరేషన్లకు కూడా సముచిత మద్దతు ఇస్తుందన్న ధీమా ఆయన వ్యక్తం చేశారు. "నేడు తెలుగుదేశం ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను మళ్లీ నిలబెట్టి, నిజమైన సంక్షేమం అందించడానికి ప్రయత్నిస్తున్నాం" అని మంత్రి భరత్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఆర్యవైశ్య కులానికి కేటాయించిన పెద్దపీట, నాయకత్వం మంగళగిరి ప్రజలకు గర్వకారణమని, ప్రజలకు మంచి మార్గదర్శకులు లభించడం క్షేమానికి దారి తీస్తుందని అన్నారు.కార్యక్రమానికి హాజరైన అధికారులు, నాయకులు ఈ కార్యక్రమాన్ని హర్షంగా స్వీకరించారు. స్థానిక ప్రజలు, కుల నాయకులు మంగళగిరి నియోజకవర్గంలో ఆర్యవైశ్య కుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు.



# పోస్టల్ సిబ్బంది నిర్వాకం

## ఫలితంగా పేద దళిత మహిళ పొదుపు చేసుకున్న సొమ్ము మాయం

## లబోదిబోమంటున్న బాధితురాలు

## మోసగించిన ఉద్యోగిని సస్పెండ్ చేసి, బాధితురాలికి న్యాయం చేయాలి

## ఎమ్మార్పీఎస్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ





చిలువూరు (అక్షర విజేత) : రూపాయి రూపాయి కూడబెట్టి దాచుకుంటే పిల్లల భవిష్యత్తుకు అక్కరకు వస్తుంది అన్న ధైర్యంతో చెమటోడ్చి కష్టపడి సంపాదించుకున్న సొమ్మును పోస్టల్ శాఖలో దాచుకుందామన్న ప్రయత్నం చివరకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. కష్టపడిన సొమ్ము ప్రక్కదారి పడుతుందన్న విషయాన్ని గ్రహించలేని ఆ పేద దళిత మహిళ లబోదిబో మంటోంది. బాధితులు తెలిపిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే... మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండల పరిధి చిలువూరు గ్రామానికి చెందిన చిలువూరు అవ్వమ్మ అనే వృద్ధురాలు భారత ప్రభుత్వ జాతీయ చిన్న మొత్తాల పొదుపు పథకం క్రింద స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ నందు నెలకు రూ.2 వేలు చొప్పున 2018 నుంచి 2023 వరకు జమ చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం అప్పటి ఉద్యోగి కార్తీక్ ను సంప్రదించగా, ప్రతి నెల రూ. 2 వేలు నగదు తనకు ఇస్తే సరిపోతుందని మీ ఖాతాలో ఏం చేస్తానని తెలిపాడు. ఈ మేరకు సదరు ఉద్యోగిపై ఉన్న నమ్మకంతో పాస్ పుస్తకం కూడా అడగకుండా 2 వేలు చొప్పున ఐదు సంవత్సరాలు చెల్లించింది. 2023లో ప్రీమియం కాల పరిమితి ముగియటంతో సొమ్మును తీసుకునేందుకు సమయం కుదరక ఇటీవల పోస్ట్ ఆఫీస్ కు వెళ్లి విచారించినట్లు అవ్వమ్మ తెలిపింది. తమ వద్ద పాస్ పుస్తకం లేదని అది తీసుకొని వస్తే రూ. 1 లక్షా 50 వేలు ఇస్తామని విధుల్లో ఉన్న పోస్టల్ సిబ్బంది తెలిపారని పేర్కొంది. పాస్ పుస్తకం గురించి ప్రస్తుతం ఢిల్లీలో పని చేస్తున్న కార్తీక్ కు ఫోన్ చేసి అడగ్గా, తనకు తెలియదని అవసరమైతే డూప్లికేట్ పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేయాలని తెలిపాడని పేర్కొంది. ఆ ప్రకారం దుగ్గిరాల పోస్ట్ ఆఫీస్ నందు డూప్లికేట్ పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేయగా వివరాలను పరిశీలించి తన పేరుతో అసలు ఖాతానే తెరవలేదని తెలిపారని వివరించింది. ఇదే విషయాన్ని కార్తీక్ కు తెలపగా, తానేమీ చేయలేనని ప్రక్కదారి పట్టించేలా సమాధానం ఇచ్చి వదిలేసాడని వాపోయింది. తనకు న్యాయం చేయాలని వేడుకొంది.

### బాధితురాలికి న్యాయం చేయాలి..

### చిలువూరు నాగరాజు మాదిగ

పిల్లల భవిష్యత్తుకు భరోసాగా ఉంటుందన్న నమ్మకంతో కష్టపడి చెల్లించిన సొమ్మును నెలకు రూ.2 వేలు కార్తీక్ అనే ఉద్యోగికి అవ్వమ్మ చెల్లించిందని ఎమ్మార్పీఎస్ లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ మీడియా కు తెలిపారు. ఒక వేళ పాస్ పుస్తకం కనిపించకపోయినప్పటికీ పోస్ట్ ఆఫీస్ లో చెల్లించే నగదుకు సంబంధించి పూర్తి వివరాలను పొందుపరుస్తూ రిజిస్టర్ మైంటైన్ చేయాలని తెలిపారు. మరి రిజిస్టర్ ఏమైందని ప్రశ్నించారు. ఉద్యోగపై ఉన్న నమ్మకంతో డబ్బులు కడితే నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని మోసగించాడని ఆరోదించారు. పేద దళిత మహిళను మోసగించటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. దీనిపై పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు విచారణ జరపాలని కార్తీక్ అనే ఉద్యోగిని సస్పెండ్ చేయడంతో పాటు అవ్వమ్మ చెల్లించిన సొమ్మును తిరిగి ఇప్పించాలని చిలువూరు నాగరాజు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ స్టేట్ నాయకుడు ఏటుకూరి విజయకుమార్ మాదిగ, గుంటూరు జిల్లా అధ్యక్షుడు కిన్నెర నాగరాజు మాదిగ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎంఈఎఫ్ జిల్లా నాయకులు నలుకుర్తి కోటేశ్వరరావు మాదిగ, బాధిత మహిళ చిలువూరు అవ్వమ్మ, చిలువూరు నాగరాజు, శృంగారపాటి సురేషు, చిలువూరు మరియమ్మ, గాజులవర్తి మరియమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు అన్వేషించాలి

**జిల్లా పంచాయతీ అధికారి సందీప్**

**నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన డిపిఓ**

**అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై**

**ఎంపీడీవో సీతారామరాజు సహ సిబ్బందితో సమీక్ష**



నక్కపల్లి (అక్షర విజేత) : పంచాయతీల ఆర్థికాభివృద్ధి, పరిపుష్టత కోసం ఆదాయ వనరులు సమకూర్చుకునేందుకు వీలుగా ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు అన్వేషించాలని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ సూచించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని ఆదివారం సందర్శించిన డిపిఓ సందీప్ మండలంలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎంపీడీవో సీతారామరాజు సహ సిబ్బందితో సమీక్షించారు. పంచాయతీలు పరిధిలో వివిధ రకాల పండ్ల చెట్ల పెంపకం,షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం,ఇంటి పన్నుల వృద్ధి తదితర ఆదాయ వనరులు సమకూర్చుకోవడానికి ప్రజా ప్రతినిధులు సహా పంచాయతీ సిబ్బంది విధిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మండల పరిషత్ లో గల వివిధ పంచాయతీలలో అమలు జరుగుతున్న అభివృద్ధి పథకాలు, పరిశుద్ద్యం సహ వీధిలైట్ల నిర్వహణ, దోమల నివారణ చర్యలు గ్రామాల్లో తాగునీటి సరఫరా, రక్షిత మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ తదితర కీలకాంశాల గురించి ఎంపీడీవో సీతారామరాజును అడిగి తెలుసుకున్నారు. అలాగే సూపర్ జీఎస్టీ, సూపర్ సేవ్ జీఎస్టీ అవగాహన సదస్సులు, ర్యాలీల నిర్వహణ తదితర ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్ని గురించి సమీక్షించారు. ప్రధానంగా పంచాయతీలలో శత శాతం ఇంటి పన్నుల వసూళ్లకు పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ ఆదేశించారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరివేక్షించడంతోపాటు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలకు పౌష్టికాహార పంపిణీ తీరు తెన్నులపై దృష్టి సారించాలని, మండల పరిషత్ పరిధిలోని పాఠశాలలకు నిత్యావసర సరుకుల పంపిణీ విధి విధానాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుతెన్నులపై తనిఖీలు నిర్వహించాలని డిపిఓ సందీప్ ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి సంక్షేమ పథకాలు తదితర కీలక అంశాలపై సంబంధిత విభాగాలతో సమీక్షతో పాటు విధి నిర్వహణలో సమయ పాలనకు విధిగా కృషి చేయాలని డిపిఓ సందీప్ మండల పరిషత్ సిబ్బంది ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారిని,మండల ప్రత్యేక అధికారి, విజయ,మండల ఇంజనీరింగ్ అధికారి దుర్గాశంకర్, ఆర్ డబ్ల్యుఎస్ జూనియర్ ఇంజనీర్ శివ ప్రసాద్,సహాయ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ లు ఉన్నారు.

# పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ భేష్ గా ఉండాలి

**డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్,నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి**

**డాక్టర్ సచీదేవి**

**నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన ప్రత్యేక అధికారి**

**అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై**

**ఎంపీడీవో డి.సీతారామరాజు సహ సిబ్బందితో సమీక్ష**



నక్కపల్లి(అక్షర విజేత) : మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్,నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి డాక్టర్ సచీదేవి ఆదేశించారు. నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయాన్ని ఆదివారం ఆకస్మికంగా సందర్శించిన ఆమె మండల పరిషత్ లో అమలు జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు,పారిశుద్ధ్య పనులపై ఎంపీడీవో సీతారామరాజు సహ సిబ్బందితో సమీక్షించారు. ప్రధానంగా మండల వ్యాప్తంగా గల పంచాయతీలలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల (ఎస్.డబ్ల్యూపిసి) నిర్వహణ తీరు తెన్నుల గురించి ఎంపీడీవో సీతారామ రాజును అడిగి తెలుసుకున్నారు. పంచాయతీల పరిధిలో ఇంటి పన్నుల వసూళ్ళు, 14వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం తదితర కీలక అంశాల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారిని డాక్టర్ సచీదేవి మండల పరిషత్ లో గల వివిధ పంచాయతీలలో అమలు జరుగుతున్న అభివృద్ధి పథకాలు, పారిశుద్ధ్యం సహ వీధిలైట్ల నిర్వహణ, దోమల నివారణ చర్యలు గ్రామాల్లో తాగునీటి సరఫరా, రక్షిత మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ తదితర కీలకాంశాల గురించి ఎంపీడీవో సీతారామరాజును ఆమె అడిగి తెలుసుకున్నారు. అలాగే సూపర్ జీఎస్టీ, సూపర్ సేవ్ జీఎస్టీ అవగాహన సదస్సులు, ర్యాలీల నిర్వహణ తదితర ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్ని గురించి సమీక్షించారు. అలాగే మండలంలో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులను పర్యవేక్షించడంతో పాటు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహార పంపిణీ తీరు తెన్నులపై దృష్టి సారించాలని,మండల పరిషత్ పరిధిలోని పాఠశాలలకు నిత్యావసర సరుకుల పంపిణీ విధి విధానాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుతెన్నులపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి సంక్షేమ పథకాలు తదితర కీలక అంశాలపై సంబంధిత విభాగాలతో సమీక్షతో పాటు విధి నిర్వహణలో సమయ పాలనకు విధిగా కృషి చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ అధికారి దుర్గాశంకర్, ఆర్ డబ్ల్యుఎస్ జూనియర్ ఇంజనీర్ శివ ప్రసాద్,సహాయ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ లు ఉన్నారు.

# బల్క్ డ్రగ్స్ పార్క్ విషయమై రాజయ్యపేట మత్స్యకారులు సంయమనం పాటించాలి

## జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ బోడపాటి శివదత్తు

## మత్స్యకారుల పోరాటాన్ని వైసిపి రాజకీయం చేయాలని చూడటం తగదు



నక్కపల్లి (అక్షర విజేత) : మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన బల్క్ డ్రగ్స్ పార్క్ విషయమై సమస్య పరిష్కారం అయ్యేవరకు రాజయ్యపేట మత్స్యకారులు సంయమనం పాటించాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ బోడపాటి శివదత్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజయ్యపేట మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత లు మత్స్యకారులకు సమన్యాయం కోసం సంపూర్ణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి రాజయ్యపేట గ్రామ ప్రజలు ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని జనసేన నేత శివదత్తు కోరారు. ఉప్పాడలో మత్స్యకారుల సమస్యలను పరిష్కరించడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 100 రోజుల సమయం అడిగిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు,డీసీఎం పవ న్ కళ్యాణ్ ,హోం మంత్రి వంగలపూడి అనిత రాజయ్యపేట మత్స్యకారుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నట్లు శివదత్ తెలిపారు. నక్కపల్లి బల్క్ డ్రగ్స్ కు వ్యతిరేకంగా రాజయ్యపేట మత్స్యకారులు పోరాటం చేస్తున్నారని, వారి న్యాయమైన పోరాటానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మత్స్యకారుల పోరాటాన్ని వైసిపి రాజకీయం చేయాలని చూడటం తగదని శివదత్ హితవు పలికారు.15 ఏళ్ళు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని డీసీఎం పవన్ కళ్యాణ్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హోంమంత్రి, పాయకరావుపేట ఎమ్మె ల్యే అనిత వచ్చే 15 ఏళ్లలో పాయకరావుపేట అభివృద్ధికి విశేష సేవలు అందించేందుకు కట్టుబడి వున్నారన్నారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి కొంత సమయం ఇచ్చినట్లయితే సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తమ వంతు కృషి చేస్తుందని రాజయ్యపేట మత్స్యకారులకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ బోడపాటి శివదత్ విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు,సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు,జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేషన్ సభ్యులు పిక్కి స్వామి, ఆ పార్టీ ఉపమాక గ్రామ శాఖ అధ్యక్షులు పాము గణేష్, ఆ పార్టీ నాయకులు యలమంచిలి చంద్రరావు,బత్తిన శ్రీనివాస్,బత్తిన గోవింద్, మేరుగ మహేష్,బొంది మహేష్,ఆర్జిలి శ్రీను, రాజు బంగారి,ఓమ్మి మురళీకృష్ణ,సుంకర సాయి తదితరులు పాల్గొన్నారు.

# నో కాస్ట్ ఈఎంఐలో నిజమెంత? పండగ ఆఫర్లలో షాపింగ్ చేసేవారికి ఈ జాగ్రత్తలు మస్ట్!

పండుగ సీజన్ వస్తే చాలు, ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్లు ఆఫర్ల వర్షం కురిపిస్తాయి. వాటిలో వినియోగదారులను ఎక్కువగా ఆకట్టుకునేది 'నో కాస్ట్ ఈఎంఐ' ఆఫర్. పేరుకు మాత్రమే 'నో కాస్ట్' అని ఉంటుందా, నిజంగా దీనిలో ఎలాంటి వడ్డీ, అదనపు ఖర్చులు ఉండవా? బయటకు ఉచితంగా కనిపించే ఈ పథకం వెనుక ఉన్న అసలు నిజాలు ఇప్పుడు తెలుసుకుందాం.పండుగ కాలంలో అమ్మకాలను పెంచడానికి అనేక సంస్థలు, ఆన్‌లైన్ వ్యాపార వేదికలు నో కాస్ట్ ఈఎంఐ ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. ఈ పథకం కస్టమర్ల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నట్లు కనిపించినా, నిజానికి ఇది పరోక్ష ఖర్చులకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి సంస్థలు పండుగ అమ్మకాలను ప్రారంభించాయి. ఈ రెండు సంస్థలు పోటీపడి కస్టమర్లకు భారీ డిస్కౌంట్లలో వస్తువులను అమ్ముతున్నాయి. అదనంగా, నో కాస్ట్ ఈఎంఐ పేరుతో నెలవారీ వాయిదాలలో కొనుగోలు చేసేవారికి వడ్డీ వసూలు చేయమని ప్రకటిస్తున్నాయి. ఇది కస్టమర్లకు నిజంగా లాభమా అని తెలుసుకుందాం.'నో కాస్ట్ ఈఎంఐ' నిజ స్వరూపంసాధారణంగా ఒక వస్తువును కొన్నప్పుడు వడ్డీ లేకుండా నెలవారీ వాయిదా వసూలు చేసే పథకమే నో కాస్ట్ ఈఎంఐ. అంటే, మనం కొనే వస్తువుల ధరను వాయిదాలుగా విభజించి చెల్లించవచ్చు. దీనికి ప్రత్యేకంగా వడ్డీ ఏదీ వసూలు చేయరు. కానీ, ఇలా కొనడం ఎల్లప్పుడూ లాభదాయకం కాదు. వడ్డీ వసూలు చేయమని చెప్పే సంస్థలు వస్తువుల ధరను పెంచవచ్చు. అలాగే, ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ వంటి అదనపు ఛార్జీలు వసూలు చేయవచ్చు.పరోక్ష ఛార్జీల సమస్యఈ విషయమై ఆర్థిక నిపుణులు మాట్లాడుతూ, నో కాస్ట్ ఈఎంఐ పథకాలు తరచుగా అనవసరమైన వస్తువులను కొనడానికి ప్రేరేపిస్తాయి. వాయిదా భారం తగ్గుతుందని భావించి, మనం అదనంగా వస్తువులు కొంటాం. ఇది దీర్ఘకాలంలో మన పొదుపును ప్రభావితం చేయడంతోపాటు ఆర్థిక సమస్యలను కలిగిస్తుంది. నిజానికి, ఉచిత రుణం అనేది ఏదీ లేదు. విక్రేతలు వడ్డీని భరించి, కస్టమర్లకు వడ్డీ రహిత




నెలవారీ వాయిదా చెల్లింపు అవకాశాన్ని ఇస్తారు. కానీ, దానికి బదులుగా ఇతర మార్గాలలో ఆ మొత్తాన్ని వసూలు చేస్తారు. ఇది ఒక ప్రమోషనల్ ప్లాన్ మాత్రమే అని నిపుణులు చెప్పారు.వస్తువులు కొనే ముందు గమనించాల్సినవిమీరు వస్తువులు కొనే ముందు మీరు ఎంచుకునే నెలవారీ వాయిదా పథకం మీ ఆదాయానికి సరిపోతుందో లేదో చూడాలి. అది మీ నెలవారీ ఖర్చులను ప్రభావితం చేయకూడదు. కొన్ని పథకాలలో ఒక నిర్దిష్ట కాలానికి మాత్రమే వడ్డీ లేకుండా ఉంటుంది. ఆ తర్వాత వడ్డీ వసూలు చేస్తారు. దీనిని ముందుగానే సరిచూసుకోవాలి. ప్రతి నో కాస్ట్ నెలవారీ వాయిదా పథకంలో ఉన్న నిబంధనలను జాగ్రత్తగా చదివి, మొత్తం ఖర్చును లెక్కించాలి.

# రైలు ప్రయాణికులకు గొప్ప శుభవార్త.. దీపావళికి అదిరిపోయే బహుమతి..

రైల్వేల ప్రకారం, ప్రస్తుతం ఈ మార్గంలో నడుస్తున్న రాజధాని, ఇతర రైళ్లు ఈ ప్రయాణాన్ని పూర్తి చేయడానికి 13 నుండి 17 గంటలు పడుతుంది. కొన్నిసార్లు సాంకేతిక లోపాలు లేదా ఇతర కారణాల వల్ల ఈ సమయం కూడా పెరుగుతుంది. వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఈ సమయం తగ్గుతుందని చెబుతున్నారు. ఈ రైలు వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ గరిష్ట వేగం గంటకు 180 కి.మీ. రైలు ప్రయాణికులకు శుభవార్త.. ఈ దీపావళికి ఇండియన్ రైల్వే మీరు మరో బహుమతి ఇవ్వబోతోంది. యావత్ దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ దీపావళి నాటికి ప్రారంభం కానుంది. ఢిల్లీ నుంచి భోపాల్, అహ్మదాబాద్, పాట్నా మార్గాల్లో రైళ్లు నడుస్తాయి. తొలిసారిగా స్లీపర్ కోచ్‌లతో రాత్రిపూట ప్రయాణం మరింత సౌకర్యంగా ఉండనుంది. ఢిల్లీ-పాట్నా రూట్‌లో ప్రయాణ సమయం 13-17 గంటల నుంచి కేవలం 11.30 గంటలకు తగ్గనుంది. ఈ రైలు గరిష్టంగా గంటకు 180 కి.మీ వేగంతో నడపడం ద్వారా సుదూర ప్రయాణ సమయాన్ని సగానికి తగ్గిస్తుంది. వందే భారత్ స్లీపర్ రైలు మార్గం: కామారెడ్డిలో విష సర్పాల సంచారం..! ఎలా పడగ విప్పి చూస్తున్నాయంటేరైల్వేల ప్రకారం, ప్రస్తుతం ఈ మార్గంలో నడుస్తున్న రాజధాని, ఇతర రైళ్లు ఈ ప్రయాణాన్ని పూర్తి చేయడానికి 13 నుండి 17 గంటలు పడుతుంది. కొన్నిసార్లు సాంకేతిక లోపాలు లేదా ఇతర కారణాల వల్ల ఈ సమయం కూడా పెరుగుతుంది. వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఈ సమయం తగ్గుతుందని చెబుతున్నారు. ఈ రైలు వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ గరిష్ట వేగం గంటకు 180 కి.మీ. ఇది ఇతర సుదూర సర్వీసుల కంటే వేగంగా ప్రయాణించేలా చేస్తుంది. దీని కారణంగా ఇది ఇతర రైళ్ల కంటే వేగంగా తన ప్రయాణాన్ని పూర్తి చేయగలదు. దీపావళికి ముందు దీనిని ట్రాక్‌పై ఉంచుతామని చెబుతున్నారు. దీని కారణంగా పండుగల సమయంలో ఢిల్లీ నుండి పూర్వాంచల్, బీహార్‌కు వెళ్లే ప్రజలు ప్రయాణించడానికి అదనపు రైలు అందుబాటులోకి రానుంది. రైలును తయారు చేసింది:రైల్వేల ప్రకారం, ఈ రైలును భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (%దీజుమీ%) తయారు చేసింది. %దీజుమీ% దీనిని భారతీయ రైల్వేల ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు



చేసింది. ఈ రైలులో  కెమెరాలు, సెన్సార్ గేట్లు, %బాజుణ% సమాచార స్క్రీన్‌లు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, ఆన్-బోర్డ్ ప్రకటనలు వంటి ఆధునిక భద్రత, సౌకర్యాలు ఉంటాయి. దీని లోపలి భాగం విమానాన్ని తలపిస్తుంది. తద్వారా ప్రయాణీకులకు గొప్ప అనుభవం లభిస్తుంది. రాజధాని రైలు కంటే వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ టికెట్ ధర 10 నుండి 15శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిపై రైల్వే అధికారులు మాట్లాడుతూ, ఈ రైలు రాజధాని కంటే సౌకర్యవంతంగా ఉంటుందని చెబుతున్నారు. తక్కువ సమయం, మెరుగైన సౌకర్యాల కారణంగా రైలు టికెట్ ధర ఎక్కువగా ఉందని అధికారులు పేర్కొన్నారు.. అంతేకాకుండా, విమాన ప్రయాణం కంటే ఇది మంచి ఎంపిక కూడా అంటున్నారు.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో క్రెడిట్ కార్డు వాడుతున్నారా? అయితే ఇవి తప్పక తెలుసుకోండి!

మీ ఖాతాపై నిఘా ఉంచండి. అలాగే క్రమమైన వ్యవధిలో దాన్ని తనిఖీ చేస్తూ ఉండండి. దీంతో ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే దానికి సంబంధించిన సమాచారం తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోగలుగుతారు. ఖాతాకు సంబంధించిన ఏదైనా అనుమానాస్పద..ప్రస్తుతం సైబర్ నేరాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ప్రతిరోజూ ఒకరిని డిజిటల్‌గా అరెస్టు చేసి, ఒకరి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం, ఖాతాల డబ్బు విత్‌డ్రా చేయడం వంటి కేసులు ప్రతిరోజూ వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. ఒక చిన్న పొరపాటు మీకు చాలా నష్టాన్ని కలిగిస్తుంది. మీరు కష్టపడి సంపాదించిన డబ్బు సైబర్ నేరస్థులకు చేరుతుంది. ఈ రోజు మనం క్రెడిట్ కార్డ్‌తో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేటప్పుడు చాలా విషయాలు తెలుసుకోవాలి.ఇది కూడా చదవండి: %జశీఎనితీశుఎష్ట%: మీ ఇంట్లో బొద్దింకలు పెరిగిపోతున్నాయా? ఈ ట్రిక్స్ పాటిస్తే అస్సలు ఉండవు!నమ్మకమైన సైట్ల నుండి మాత్రమే షాపింగ్ చేయండి:మెట్రో స్టేషన్‌లోకి అతిపెద్ద అరుదైన బల్లి.. హడలిపోయిన ప్రయాణికులుఎల్లప్పుడూ విశ్వసనీయ సైట్ల నుండి మాత్రమే షాపింగ్ చేయాలని గుర్తించుకోండి. ఈరోజుల్లో సైబర్ మోసగాళ్లు కూడా ఇలాంటి పేర్లతో ఉన్న సైట్ల ద్వారా ప్రజలను మభ్యపెడుతున్నారు. అటువంటి పరిస్థితిలో మీరు నిజమైన వెబ్‌సైట్ నుండి షాపింగ్ చేస్తున్నారని ఎల్లప్పుడూ నిర్ధారించుకోండి.ఇది కూడా చదవండి: %వీవ్‌తీశీ ౯్ఘఅశీఅ%: మెట్రో స్టేషన్‌లోకి అతిపెద్ద అరుదైన బల్లి.. హడలిపోయిన ప్రయాణికులుమీరు మొదటిసారిగా వెబ్‌సైట్ నుండి షాపింగ్ చేస్తుంటే, ఖచ్చితంగా దాని గురించి పరిశోధన చేయండి. ఇంటర్నెట్‌కి వెళ్లి దాని రివ్యూలను చదవండి. ఏదైనా వెబ్‌సైట్ చాలా ప్రతికూల సమీక్షలను పొందినట్లయితే, దాని నుండి షాపింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం ద్వారా మీరు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా కాపాడుకుంటారు.అనేక ఆన్‌లైన్ రిటైలర్లు రెండు-కారకాల ప్రమాణీకరణను అందిస్తారు. ఇది చాలా ముఖ్యమైనది. పాస్‌వర్డ్ కాకుండా, మీ ఖాతాను సురక్షితంగా ఉంచుకోవడానికి మీరు మరొక మార్గాన్ని పొందుతారు. అటువంటి పరిస్థితిలో మీ పాస్‌వర్డ్ ఎవరికైనా తెలిసినప్పటికీ, సందేశం లేదా మెయిల్‌లో వచ్చిన ధృవీకరణ కోడ్ లేకుండా వారు మీ




ఖాతాను యాక్సెస్ చేయలేరు.వర్చువల్ లేదా డిస్పోజబుల్ క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించండి:అనేక ఆర్థిక సంస్థలు వర్చువల్ లేదా పునర్వినియోగపరచలేని క్రెడిట్ కార్డులను అందిస్తాయి. ఇవి మీ క్రెడిట్ కార్డ్ ఖాతాకు లింక్ చేయబడిన తాత్కాలిక కార్డ్ నంబర్‌లు, అయితే లావాదేవీ తర్వాత గడువు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో ఏ మోసగాడు మీ నిజమైన ఖాతాను యాక్సెస్ చేయలేరు.మీ ఖాతాపై నిఘా ఉంచండి: మీ ఖాతాపై నిఘా ఉంచండి. అలాగే క్రమమైన వ్యవధిలో దాన్ని తనిఖీ చేస్తూ ఉండండి. దీంతో ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే దానికి సంబంధించిన సమాచారం తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోగలుగుతారు. ఖాతాకు సంబంధించిన ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే బ్యాంక్‌కి తెలియజేయండి.

# దీపావళికి ముందు ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్‌న్యూస్ అందనుందా?

ఇప్పటివరకు ప్రభుత్వం నుండి అధికారిక ప్రకటన రాలేదు. కానీ గత సంవత్సరాల మాదిరిగానే ఈసారి కూడా దీపావళికి ముందు నవరాత్రి తర్వాత ఈ ప్రకటన వెలువడే అవకాశం ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ఈ పద్ధతిని అవలంబిస్తోంది.. ఈసారి దీపావళికి ముందు కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులు, పెన్షనర్లకు పెద్ద ఉపశమనం ఇవ్వవచ్చు. మనీ కంట్రోల్ నుండి వచ్చిన వార్తల ప్రకారం.. జూలై నుండి డిసెంబర్ 2025 వరకు కరువు భత్యం (%ణూ%)ను మూడు శాతం పెంచవచ్చు. ఇది జరిగితే ప్రస్తుతం 55%గా ఉన్న కరువు భత్యం 58%కి పెరుగుతుంది. దాదాపు 1 కోటి మంది ఉద్యోగులు, పెన్షనర్లు దాని ప్రత్యక్ష ప్రయోజనాన్ని పొందుతారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు కరువు భత్యాన్ని సమీక్షిస్తుంది. జనవరిలో ఒకసారి, జూలైలో రెండవసారి. నవరాత్రి తర్వాత, దీపావళికి ముందు దీనిని ప్రకటించవచ్చని భావిస్తున్నారు.డీఏను గతంలో కూడా పెంచారుఈ సంవత్సరం మార్చిలో ప్రభుత్వం జనవరి నుండి జూన్ 2025 వరకు %ణూ%ని 2% పెంచింది. ఆ సమయంలో %ణూ% 53% నుండి 55% కి పెరిగింది. ఇప్పుడు తదుపరి పెంపుదల %ణూ% 3% ఎక్కువ పెరిగితే అది నేరుగా 58% అవుతుంది. దీని వలన ప్రతి నెలా జీత, పెన్షన్ కొన్ని వందల రూపాయలు పెరుగుతాయి. ఇది పండుగ సీజన్‌లో ఉపశమనం కలిగిస్తుంది.డియర్‌నెస్ అలవెన్స్ ఎల్లప్పుడూ ప్రాథమిక జీతం లేదా ప్రాథమిక పెన్షన్ ప్రకారం లభిస్తుంది. దీని అర్థం ప్రతి వ్యక్తి అందుకునే మొత్తం అతని ప్రాథమిక జీతం లేదా పెన్షన్‌పై ఆధారపడి ఉంటుంది. ఒక పెన్షనర్ ప్రతి నెలా రూ.9,000 పెన్షన్ పొందుతున్నాడని అనుకుందాం. ప్రస్తుతం 55% %ణూ% ప్రకారం, అతనికి రూ.4,950 అదనంగా లభిస్తుంది. %ణూ% 58%కి పెరిగితే అతనికి రూ.5,220 లభిస్తుంది. ఈ విధంగా అతనికి ప్రతి నెలా రూ.270 అదనంగా లభిస్తుంది.ఇది కూడా చదవండి: %వీవ్‌తీశీ ౯్ఘఅశీఅ%: మెట్రో స్టేషన్‌లోకి అతిపెద్ద అరుదైన బల్లి.. హడలిపోయిన ప్రయాణికులుఇప్పుడు ఒక ఉద్యోగి




మూల జీతం రూ.18,000 అనుకుందాం. ప్రస్తుతం 55% %ణూ% అంటే రూ.9,900 ఇస్తున్నారు. %ణూ% 58% అయితే రూ.10,440 అందుతుంది. అంటే ప్రతి నెలా రూ.540 పెరుగుదల ఉంటుంది. ఈ మొత్తం చిన్నదిగా అనిపించవచ్చు. కానీ మొత్తం సంవత్సరానికి జోడిస్తే చాలా మార్పు ఉంటుంది. అంతేకాకుండా పండుగల సమయంలో ప్రతి రూపాయి ప్రాముఖ్యత పెరుగుతుంది.కరువు భత్యం ఎలా నిర్ణయిస్తారు?ప్రభుత్వం పారిశ్రామిక కార్మికులకు %జూ×-×ఔ% అంటే వినియోగదారుల ధరల సూచిక నుండి వచ్చిన డేటా ఆధారంగా %ణూ% ని లెక్కిస్తుంది. ఆహార పదార్థాలు, రోజువారీ వస్తువుల ధరలు పెరిగితే ఈ సూచిక కూడా పెరుగుతుంది. అలాగే తదనుగుణంగా పెరుగుతుంది.ప్రకటన ఎప్పుడు చేయవచ్చు?ఇప్పటివరకు ప్రభుత్వం నుండి అధికారిక ప్రకటన రాలేదు. కానీ గత సంవత్సరాల మాదిరిగానే ఈసారి కూడా దీపావళికి ముందు నవరాత్రి తర్వాత ఈ ప్రకటన వెలువడే అవకాశం ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ఈ పద్ధతిని అవలంబిస్తోంది. పండుగకు ముందు ఉద్యోగులకు ఉపశమనం లభిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఈసారి కూడా అదే జరుగుతుందని భావిస్తున్నారు. ప్రభుత్వం 3% పెంపును ప్రకటిస్తే దీపావళికి ముందు లక్షలాది కుటుంబాలకు కొంత ఉపశమనం లభిస్తుంది.పండుగ సీజన్‌లో కొంత ఉపశమనం:ద్రవ్యోల్బణం అందరి ఆందోళనలను పెంచుతున్న ఈ సమయంలో ఈ 3% %ణూ% పెంపు చిన్న వర్గాలకు పెద్ద మద్దతుగా ఉండవచ్చు. ముఖ్యంగా జీతం లేదా పెన్షన్ తక్కువగా ఉన్న ఉద్యోగు, పెన్షనర్లకు, పండుగ సమయంలో ఈ పెంపు వారికి కొంత ఉపశమనం కలిగిస్తుంది.

## అమ్మబాబోయ్.. ఇక కొనడం కష్టమే..

# ఆల్ టైం హైకి బంగారం, వెండి ధరలు.. తాజా రేట్లు ఇవే..



బంగారం ధర పరుగులు పెడుతోంది.. పసిడి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. బంగారంతోపాటు వెండి ధర కూడా భగ్గుమంటోంది. బంగారం ధర నాన్‌స్టాప్‌గా.. పెరిగి లక్షా 10 వేల మార్క్ దాటింది. అటు వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తోంది.. మంగళవారం (సెప్టెంబర్ 9, 2025) బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి..బంగారం ధర పరుగులు పెడుతోంది.. పసిడి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. బంగారంతోపాటు వెండి ధర కూడా భగ్గుమంటోంది. బంగారం ధర నాన్‌స్టాప్‌గా.. పెరిగి లక్షా 10 వేల మార్క్ దాటింది. అటు వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తోంది.. మంగళవారం (సెప్టెంబర్ 9, 2025) బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై ఏకంగా రూ.1,360 పెరిగి.. 1,10,290కి చేరింది. 22 క్యారెట్ల పసిడిపై రూ.1250 మేర ధర పెరిగి.. రూ.1,01,100 కి పెరిగింది. అటు వెండి కూడా కిలో పై రూ.3వేలు పెరిగి.. రూ.1,30,000కి చేరింది.. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..హైదరాబాద్‌లో 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,290 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.1,01,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,40,000 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,10,290 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.1,01,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,40,000 గా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగార ధర 1,10,440, 22 క్యారెట్ల ధర రూ.1,01,25 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,30,000లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగార ధర 1,10,290, 22 క్యారెట్ల ధర రూ.1,01,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,30,000లుగా ఉంది.చెన్నైలో 24క్యారెట్ల బంగారం ధర రూ.1,10,730 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,01,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,40,000 గా ఉంది.ట్రంప్ సుంకాల సీజన్ మొదలైనప్పటి నుంచి బంగారం- టాప్‌గేర్‌లో పరుగులు పెడుతోంది. గత రెండునెలల్లో పసిడి స్పీడుకు పగ్గాలు పడటం లేదు. రోజురోజుకీ ధర పెరుగుతుందేగానీ, డౌన్‌ట్రెండ్ మాత్రం కనిపించడం లేదని మున్ముందు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.గమనిక.. బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుం టాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసు కోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

## భారత్‌లోకి టిక్ టాక్

# రీఎంట్రీ ఇస్తుందా? క్లారిటీ ఇచ్చిన కేంద్ర మంత్రి




భారతదేశం లాగే అమెరికాలో కూడా టిక్‌టాక్ నిషేధించింది. అయితే అమెరికన్ కొనుగోలుదారులు ఈ యాప్‌ను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు చెబుతున్నారు. జాతీయ భద్రతకు ముప్పు ఉందని పేర్కొంటూ అమెరికా ఈ సంవత్సరం ఈ యాప్‌ను నిషేధించింది. అమెరికాలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల చైనాను సందర్శించారు. అప్పటి నుండి చైనా %-% భారతదేశం మధ్య సంబంధాలలో చాలా స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. అటువంటి పరిస్థితిలో రెండింటి మధ్య ఈ మెరుగుదల తర్వాత ప్రభుత్వం చైనీస్ యాప్ టిక్‌టాక్‌పై నిషేధాన్ని కూడా ఎత్తివేస్తుందనే ఊహాగానాలు వస్తున్నాయి. అయితే ప్రభుత్వం నుండి కూడా ఈ ప్రకటన వచ్చింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ప్రభుత్వ వైఖరిని అధికారికంగా స్పష్టం చేశారు. ఈ ప్రచారంపై కేంద్రం తాజాగా స్పందించింది. టిక్‌టాక్ రీఎంట్రీ వార్తలను తోసిపుచ్చింది. చైనా యాప్ టిక్‌టాక్‌పై నిషేధాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వం యోచించడం లేదని పేర్కొంది.ఇది కూడా చదవండి: %జశీఎనితీశుఎష్ట%: మీ ఇంట్లో బొద్దింకలు పెరిగిపోతున్నాయా? ఈ ట్రిక్స్ పాటిస్తే అస్సలు ఉండవు!ఈ మేరకు టిక్‌టాక్‌పై నిషేధాన్ని ఎత్తివేసే ప్రణాళిక పరిశీలనలో లేదని అశ్వినీ వైష్ణవ్  స్పష్టం చేశారు. మనీకంట్రోల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ఈ విషయంపై ప్రభుత్వంలో ఎలాంటి చర్చలూ జరగలేదని వెల్లడించారు. భారత్‌లో టిక్‌టాక్‌పై విధించిన నిషేధం ఎత్తివేతకు సంబంధించిన ఎటువంటి ప్రతిపాదన లేదని కూడా స్పష్టం చేశారు.మెట్రో స్టేషన్‌లోకి అతిపెద్ద అరుదైన బల్లి.. హడలిపోయిన ప్రయాణికులుఇది కూడా చదవండి: %వీవ్‌తీశీ ౯్ఘఅశీఅ%: మెట్రో స్టేషన్‌లోకి అతిపెద్ద అరుదైన బల్లి.. హడలిపోయిన ప్రయాణికులుటిక్‌టాక్‌ను ఎప్పుడు నిషేధించారు?చైనాతో సరిహద్దు ఉద్రిక్తత కారణంగా దాదాపు 5 సంవత్సరాల క్రితం భారత ప్రభుత్వం టిక్‌టాక్‌తో సహా అనేక చైనీస్ యాప్‌లను నిషేధించింది. మొదటి ఆర్డర్‌లోనే నిషేధించాల్సిన యాప్‌ల జాబితాలో టిక్‌టాక్ కూడా ఉంది. ఆ సమయంలో ఈ యాప్‌లు భారతదేశ సార్వభౌమాధికారం, ఐక్యత, భద్రత, శాంతిభద్రతలకు ముప్పు అని ప్రభుత్వం పేర్కొంది. టిక్‌టాక్‌తో పాటు బైట్‌డాన్స్ ఇతర యాప్‌లను కూడా ఆ సమయంలో భారతదేశంలో నిషేధించారు. వీటిలో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ హలో, వీడియో ఎడిటింగ్ యాప్ క్యాప్‌కట్ మొదలైనవి ఉన్నాయి.ఇది అమెరికాలో కూడా నిషేధంభారతదేశం లాగే అమెరికాలో కూడా టిక్‌టాక్ నిషేధించింది. అయితే అమెరికన్ కొనుగోలుదారులు ఈ యాప్‌ను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు చెబుతున్నారు. జాతీయ భద్రతకు ముప్పు ఉందని పేర్కొంటూ అమెరికా ఈ సంవత్సరం ఈ యాప్‌ను నిషేధించింది. అమెరికాలో దీని ఆపరేషన్ కోసం షరతు ఏమిటంటే, ఈ యాప్ యజమాని ఒక అమెరికన్ వ్యక్తి లేదా కంపెనీ అయి ఉండాలి.

## : జియో అద్భుతమైన ఆఫర్.. 2GB డేటాతో 20 డేటా ఉచితం,

%జీఅశీ౯ాశ్రీఖఅ%: ఈ ప్లాన్‌లో రిలయన్స్ డిజిటల్ నుండి ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను కొనుగోలు చేయడంపై మీకు 399 తగ్గింపు లభిస్తుంది. దీనితో పాటు ఈ ప్లాన్ లో అజియో నుండి కొనుగోలు చేయడంపై మీకు రూ.200 తగ్గింపు కూడా లభిస్తుంది. ఇది.. మీరు కూడా జియో సిమ్ కార్డును ఉపయోగిస్తున్నారా? రూ.1000 కంటే తక్కువ చెల్లుబాటుతో గొప్ప ప్లాన్ కోసం చూస్తున్నారా? అయితే జియో రూ.899 ప్లాన్ మీకు గొప్ప ఎంపిక కావచ్చు. ఇందులో కంపెనీ అదనపు డేటాను కూడా అందిస్తోంది.ఇది కూడా చదవండి: %ూజ దీశ్రీఖర్%: మీ ఏసీ నుంచి ఇలాంటి సంకేతాలు వస్తున్నాయా? అయితే పేలుడుకు సంకేతాలు.. జాగ్రత్త! దీనితో పాటు ఈ ప్లాన్‌లో మీకు ఇతర ప్రయోజనాలు కూడా లభిస్తాయి. దీనితో పాటు ఈ ప్లాన్‌లో కొన్ని అదనపు కూపన్లు కూడా ఉంటాయి. ఉదాహరణకు జియో, జోమాటో 20 ప్లాన్‌లలో గోల్డ్ మెంబర్ షిప్ అందుబాటులో ఉంది. ఈ గొప్ప ప్లాన్ గురించి తెలుసుకుందాం. జియో తన కోట్లాది మంది వినియోగదారులకు 899 రూపాయల గొప్ప ప్లాన్‌ను అందిస్తోంది. దీనిలో కంపెనీ 90 రోజుల చెల్లుబాటును అందిస్తోంది. దీనితో పాటు ఈ ప్లాన్‌లో మీరు రోజుకు  డేటాను కూడా పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ అదనపు డేటాను కూడా అందిస్తోంది. ఈ ప్లాన్‌లో మీరు డేటా గురించి అస్సలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కంపెనీ తన తొమ్మిదవ వార్షికోత్సవ వేడుక ఆఫర్ కింద మొత్తం 90 రోజుల పాటు జియో హాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా అందిస్తోంది.

## జీఎస్టీ 2.0 ఎఫెక్ట్?- తగ్గుతున్న వాహనాల ధరలు

## - మరి నిత్యావసరాల సంగతేంటి?

### జీఎస్టీ తగ్గింపుతో దిగివస్తున్న ధరలు- కానీ!




జీఎస్టీ రేట్ల తగ్గింపుపై ప్రజల నుంచే కాకుండా పరిశ్రమ వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఈ ప్రగతిశీల సంస్కరణ వల్ల గణనీయమైన మార్పును చూడబోతున్నామని, ఆర్థిక సంవత్సరం ఊహించిన దానికన్నా మెరుగ్గా ఉంటుందని చెబుతున్నాయి. జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరే ప్రయోజనాలన్నిటినీ వినియోగదారులకే అందేలా చూస్తామని హామీ ఇస్తున్నాయి. ఈ మేరకు తమ ఉత్పత్తులపై ధరలు తగ్గిస్తున్నట్లు పలు సంస్థలు ప్రకటించాయి.

### తగ్గుతున్న వాహనాల ధరలు!

జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరే పూర్తి ప్రయోజనాలను వినియోగదారులకే అందేలా పని చేస్తామని టీవీఎస్ మోటార్ కంపెనీ తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్ వాహనాలపై జీఎస్టీని 28 శాతం నుంచి 18శాతానికి తగ్గించడం వల్ల తమసంస్థ ఉత్పత్తుల కొనుగోలుపై కస్టమర్లు భారీగా లబ్ధి పొందుతారని టీవీఎస్ డైరెక్టర్ కె.ఎన్ రాధాకృష్ణన్ వివరించారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయం సాహసోపేతమైన పరివర్తనం కలిగించేదన్న ఆయన దాని వల్ల సమాజంలో వినియోగం పెరుగుతుందని చెప్పారు. జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల తమ వాహనాల మోడళ్లను బట్టి 4.48 లక్షల రూపాయల వరకు ధర తగ్గుతుందని కియా ఇండియా తెలిపింది. కారెన్స్‌పై రూ.48వేలు, కార్నివాల్‌పై రూ.4.48లక్షలు తగ్గించనున్నట్లు ఓ ప్రకటనలో వివరించింది. తమ మోడళ్లపై రూ.54వేల నుంచి రూ.3లక్షల దాకా ధరలు తగ్గించనున్నట్లు జేఎస్?డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా వెల్లడించింది. నిస్సాన్ మోటార్ ఇండియా తమ ఎస్?యూవీ మాగ్నైట్‌పై లక్ష రూపాయల వరకు వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపింది. సెప్టెంబరు 22 తర్వాత చేసే అన్ని డెలవరీల ధరలను సవరిస్తున్నట్లు ప్రకటించింది. లగ్జరీ కార్ల తయారీ సంస్థ లెక్సస్ తమ వాహనాలపై జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం రూ.20.8లక్షల వరకూ ఉంటుందని దాన్ని మొత్తం వినియోగదారులకే అందిస్తామని తెలిపింది. మరో లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి ఇండియా తమ కార్ల రేంజ్‌ను బట్టి జీఎస్టీ తగ్గింపు రూ.2.6లక్షల నుంచి రూ.7.8 లక్షల వరకు ఉంటుందని ప్రకటించింది.

### గేమ్ ఛేంజర్?

జీఎస్టీ రేట్లను రేషనలైజ్ చేయడాన్ని ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ప్రశంసించింది. ఇది అత్యంత ప్రగతిశీల సంస్కరణ అని, చిన్న అమ్మకందారులకు ఒక గేమ్‌ఛేంజర్ లాంటిదని కొనియాడింది. కస్టమర్, సెల్లర్ల పర్యావరణంతో పాటు పూర్తి ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపిస్తుందని అమెజాన్ ఇండియా ఉపాధ్యక్షుడు సౌరభ్ శ్రీ వాస్తవ తెలిపారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల సెల్లర్లకు డిజిటల్ వాణిజ్యం దగ్గరవుతుందని తెలిపారు. కొత్త రేట్లకు అనుగుణంగా అంతర్గతంగా మార్పులు చేసుకుంటున్నామన్న అమెజాన్ జీఎస్టీ తగ్గింపు వల్ల సెప్టెంబర్ 23న ప్రారంభమయ్యే గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్‌లో ప్రభావం ఉంటుందని చెప్పారు. అమెరికా టారిఫ్‌ల వల్ల భారీగా మార్పులు ఏమీ కనిపించలేదన్న ఆయన, 2030 కల్లా 80 బిలియన్ డాలర్ల భారత ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయాలన్న లక్ష్యంపై పనిచేస్తున్నట్లు వివరించారు.

### నిత్యావసర సరకుల సంగతేంటి?

కొత్త ఎంఆర్?పీ ధరలు కలిగిన నిత్యావసరాలు మార్కెట్‌లోకి వచ్చేందుకు కొంత సమయం పడుతుందని గోద్రెజ్ సంస్థ అంచనా వేసింది. జీఎస్టీ ధరల తగ్గింపు అక్టోబర్ మధ్య కాలంలోనే కస్టమర్లకు అందుబాటులోకి వస్తుందని తెలిపింది. పాత ఎంఆర్?పీలపైనే విక్రయాలు సాగిస్తే దాని ప్రయోజనాలు నేరుగా కస్టమర్లకు చేరకపోవచ్చని తెలిపింది. జీఎస్టీ రేట్లు తగ్గించిన వస్తువులే కాక యథాతథంగా ఉన్న జీఎస్టీ ఉన్న ఉత్పత్తిదారులకు కూడా లాభం జరుగుతుందని గోద్రెజ్ సీఈవో సుధీర్ సీతాపతి వివరించారు. ప్రజల వినియోగం, ఖర్చులు పెరగడమే అందుకు కారణమని వివరించారు. త్వరలో గణనీయమైన సానుకూల ప్రభావం చూడబోతున్నామన్న ఆయన, ఆర్థిక సంవత్సరం అంచనాల కంటే మెరుగ్గా ఉంటుందని అంచనావేశారు.

## డెబిట్ కార్డుపై ప్రమాద బీమా

## - పరిహారం చెల్లించని బ్యాంకు, ఇన్సూరెన్స్?




డెబిట్ కార్డుపై ప్రమాద బీమా- బాధిత కుటుంబానికి పరిహారాన్ని చెల్లించేందుకు బ్యాంకు, బీమా కంపెనీ కొర్రీలు- దీనితో ఫైన్ వేసిన కోర్టు మనలో చాలా మంది వద్ద బ్యాంకు డెబిట్ (ఏటీఎం) కార్డులు ఉంటాయి. అయితే ఆ కార్డులతో పాటు ప్రమాద బీమా పాలసీ జారీ అవుతుందనే విషయం చాలా మందికి తెలియదు. ఇందుకుగానూ డెబిట్ కార్డుల కస్టమర్ల నుంచి వార్షిక ఛార్జీలతో పాటు వస్తుసేవల పన్ను (జీఎస్టీ)ను బ్యాంకులు వసూలు చేస్తాయి. ఆ 'ఆన్? టూ ది యూజర్'? కార్డు వినియోగంలో ఉండగా బ్యాంకు ఖాతాదారుడు రోడ్డు, రైలు, విమాన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే, అతడి నామినీకి బీమా పరిహారాన్ని చెల్లిస్తారు. అయితే ఓ కేసులో డెబిట్ కార్డు యూజర్ ఒకరు ప్రమాదంలో చనిపోగా, ఆయన నామినీకి పరిహారాన్ని చెల్లించేందుకు బ్యాంకు, బీమా సంస్థ నిరాకరించాయి. అంతేకాదు రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఎదుట కుంటిసాకులను చూపించాయి. ఇంతకీ ఆ ఏమిటీ కేసు? చివరికి ఏం జరిగింది? దీని నుంచి ప్రతీ డెబిట్ కార్డు యూజర్ నేర్చుకోవాల్సిన అంశాలు ఏమిటి? అనేది ఇప్పుడు చూద్దాం.

### అసలు ఏమైంది?

హిమాచల్?ప్రదేశ్‌లోని బడ్డి పట్టణానికి చెందిన బల్దేవ్ భాటియా కుమారుడు జగత్ ప్రకాశ్. పట్టణంలోని యాక్సిస్ బ్యాంక్ బ్రాంచ్‌లో జగత్ ప్రకాశ్‌కు ఖాతా ఉంది. రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా కవరేజీ సదుపాయంతో కూడిన ఒక డెబిట్ (ఏటీఎం) కార్డును ఆయనకు యాక్సిస్ బ్యాంకు మంజూరు చేసింది. ఆ ప్రమాద బీమా పాలసీని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ ద్వారా జగత్ ప్రకాశ్‌కు బ్యాంకు జారీ చేసింది. 2017 సంవత్సరం సెప్టెంబరు 18న రోడ్డు ప్రమాదంలో జగత్ ప్రకాశ్ చనిపోయారు. దీనికి కొన్ని రోజుల ముందు వరకు కూడా డెబిట్ కార్డును ఆయన ఉపయోగించారు. అంటే ప్రమాద బీమా పరిహారాన్ని పొందేందుకు జగత్ ప్రకాశ్ కుటుంబానికి అర్హత ఉంది. అందుకే జగత్ ప్రకాశ్ మరణం తర్వాత బీమా పరిహారం కోసం యాక్సిస్ బ్యాంకుతో పాటు న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీకి బల్దేవ్ భాటియా దరఖాస్తు సమర్పించారు. అయితే బ్యాంకు, బీమా కంపెనీ రెండూ పరిహారాన్ని చెల్లించడానికి నో చెప్పాయి.

### నో నో బ్యాంకు, బీమా కంపెనీ వాదన

తమకు న్యాయం చేయాలంటూ హిమాచల్?ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్‌లో ఉన్న జిల్లా వినియోగదారుల కమిషన్‌ను జగత్ ప్రకాశ్ కుటుంబీకులు ఆశ్రయించారు. అక్కడ కూడా వారి విన్నపం తిరస్కరణకు గురైంది. ఈమేరకు 2024 మార్చి 27న జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. ఈ ఆదేశాలను హిమాచల్?ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌లో జగత్ ప్రకాశ్ కుటుంబీకులు సవాల్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఎదుట యాక్సిస్ బ్యాంకు, న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ ప్రతినిధులు వినిపించిన వాదనల గురించి ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సిందే. "మేం ఖాతాదారుడికి, అతడి నామినీకి బ్యాంకింగ్ సౌకర్యాలను మాత్రమే కల్పిస్తాం. ఆ ప్రమాద బీమా పాలసీని మంజూరు చేసిన బీమా కంపెనీయే పరిహారాన్ని చెల్లించాలి. డెబిట్ కార్డు యూజర్‌కు ప్రమాదం జరిగాక, 90 రోజుల్లోపు మాకు బాధిత కుటుంబం సమాచారాన్ని ఇవ్వలేదు. అందుకే ఈ క్లెయిమ్ చెల్లదు" అని యాక్సిస్ బ్యాంకు వాదించింది. "జగత్ ప్రకాశ్ కుటుంబం నుంచి మాకు ప్రమాద బీమా క్లెయిమ్ అప్లికేషన్ ఏదీ అందలేదు. మరణించిన వ్యక్తికి (జగత్ ప్రకాశ్‌కు) ప్రమాద బీమా కవర్ ఉందని కూడా నిరూపితం కాలేదు. అందుకే బీమా పరిహారాన్ని చెల్లించే బాధ్యత మాపై లేదు" అని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ తేల్చి చెప్పింది.

### బ్యాంకు, బీమా కంపెనీ వాదనలన్నీ తూచ్

ఈ అంశంపై హిమాచల్?ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఇంద్ర సింగ్ మెహతా కీలక ఆదేశాలు ఇచ్చారు. ఆయన జారీ చేసిన ఆర్డర్స్ ప్రకారం, మరణించిన వ్యక్తి (జగత్ ప్రకాశ్) ప్రమాదానికి గురికావడానికి కొన్ని రోజుల ముందు వరకు డెబిట్ కార్డును ఉపయోగించారు. దీంతో ప్రమాద బీమా కవరేజీ యాక్టివ్‌గా ఉండగానే జగత్ ప్రకాశ్ చనిపోయారని నిర్ధరించారు. జగత్ ప్రకాశ్ మరణించాక 90 రోజుల్లోగా తమకు సమాచారాన్ని ఇవ్వలేదనే బ్యాంకు వాదన తప్పు అని తేలింది. ఎందుకంటే జగత్ ప్రకాశ్ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వెంటనే కేసు, ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి.

# రీల్స్" చూసి మందులు వేసుకుంటున్నారా?

### మిడిమిడి జ్ఞానం మింగేసే వైద్యం

### - ఈ జాగ్రత్తలు తప్పనిసరి!



వైద్యం అనేక సంభావ్యతలపై ఆధారపడి ఉంటుంది. వచ్చిన వ్యాధి, శరీర స్వభావం, అప్పటికే ఉన్న సమస్యలు, మానసిక స్థితిగతులు, చేస్తున్న పని ఇలా చాలా చూడాల్సి ఉంటుంది. నిపుణులైన వైద్యులు అన్ని అంశాలను బేరీజు వేసి, సూత్రీకరణ చేశాకే మందులు ఇస్తారు. కానీ ఇప్పుడు చాలా చిత్రమైన పరిస్థితులు వచ్చేశాయి. ఎవరో, వారి అర్హతలేంటో తెలియదు కానీ, వైద్య సలహాలు ఇచ్చేస్తున్నారు. వాటిని గుడ్డిగా అనుసరించే వారూ అంతే సంఖ్యలో ఉంటున్నారు. మరికొంతమందైతే ఎక్కడో చదివి, ఎవరో చెప్పింది విని సొంతంగా మందులు వాడేస్తున్నారు. ఇలా చేయడం వల్ల వ్యాధి తీవ్రత తగ్గకపోగా, కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. చాలా సార్లు ఇలాంటి వైద్యం వికటించే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మందులు వేసుకునేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం! కొన్ని ఔషధాలు, ఆహార పదార్థాలు, విటమిన్లు, మూలికలు పరస్పర చర్యలు కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఏకకాలంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ రకాలు తీసుకుంటే మందుల సామర్థ్యం విపరీతంగా పెరగడమో, తగ్గడమో జరుగుతుందంటున్నారు. అందుకే ఔషధాలు వైద్యులు చెప్పినట్టే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎసిడిటీ, కడుపుఉబ్బరం ఇతర సమస్యలు తగ్గడానికి పరగడుపున కొన్ని మాత్రలు వాడుతుంటారు. వెంటనే ఐరన్ లోపానికి మందులు వేసుకున్నా శరీరం శోషించుకోదని నిపుణులు చెబుతున్నారు. చాలామంది రక్తం పలుచబడే మందులను



వాడుతుంటారని, వారు కొన్ని రకాల పెయిన్ కిల్లర్స్, ఫంగల్ మందులు వాడితే కడుపులో రక్తస్రావమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. వాపు తగ్గడానికి మందులు వాడుతూ, పెయిన్ కిల్లర్లు, స్టెరాయిడ్స్ తీసుకుంటే సమస్య మరింత జటిలమవుతుందంటున్నారు. ప్రస్తుతం రెండు రకాల పెయిన్ కిల్లర్స్ కలిపి వస్తున్నాయని, ఇలాంటివి తరచూ వాడితే కాలేయం దెబ్బతింటుందని, వాటితో పాటు జలుబు మందులు వాడిన ప్రమాదమని సూచిస్తున్నారు. మందులు వేసుకుంటూనే షుగర్ తగ్గించుకోండిలా! - ఈ టిప్స్ పాటిస్తే సహజంగానే అదుపులో! ఔషధం-ఆహారం : పాలు, పెరుగు, వెన్న తదితర పాల సంబంధ పదార్థాలు తిన్న వెంటనే యాంటీ బయాటిక్స్ వేసుకుంటే శరీరం శోషించుకోలేదని నిపుణులు చెబుతున్నారు. అలాగే ద్రాక్ష రసం తాగిన వెంటనే బీపీ, షుగర్ మందులు వేసుకుంటే ఆ వ్యాధుల ప్రభావం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఔషధానికీ ప్రత్యేక లక్షణాలు ఉంటాయి. వైద్యులు చెప్పినట్లే వాటిని వాడాలి. టైఫాయిడ్ తదితర సమస్యలకు రెండు, మూడు రోజులు వాడి వదిలేస్తారు. కోర్సు మధ్యలో మానేయకూడదు. భోజనం చేసిన అరగంట తర్వాతే పెయిన్ కిల్లర్ వేసుకోవాలి. వైద్యుడి సలహా తీసుకోకుండా ఔషధాలు వాడకూడదు. ఔషధాలు వాడినప్పుడు అలర్జీలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. - డా. వి. రామనర్సింహం, విశ్రాంత ఆచార్యులు, ఆంధ్ర వైద్య కళాశాల ఔషధాలు-విటమిన్స్ : చాలామంది సామాజిక మాధ్యమాల్లో చూసి విటమిన్ మాత్రలు ఎక్కువగా వాడుతున్నారని, వీటి వాడకం మితిమీరితే కొన్ని రకాల ఔషధాలు పనిచేయవని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కాల్షియం ఎక్కువగా వాడితే కిడ్నీల్లో రాళు ఏర్పడతాయని, మెగ్నీషియం, విటమిన్ ఇ మాత్రలు ఇష్టానుసారం తీసుకోకూడదని హెచ్చరిస్తున్నారు. ఔషధం-రోగం : ఆస్తమాతో బాధపడేవారు బీటా బ్లాకర్స్ తీసుకుంటే వ్యాధి తీవ్రత పెరుగుతుందంటున్నారు. అలాగే రక్తపోటు బాధితులు ముక్కులో చుక్కల మందు వేసుకుంటే బీపీ ఎక్కువవుతుందని, నేత్ర సమస్యలతో బాధపడుతున్న వారు జలుబు, దగ్గు మందులు ఎక్కువగా వాడకూడదని చెబుతున్నారు. అలాగే మానసిక సమస్యలుంటే కార్టికో స్టెరాయిడ్స్?ను దూరం పెట్టాలని, బీపీ, మధుమేహ బాధితులు గర్భనిరోధక మాత్రలు తీసుకుంటే స్ట్రోక్, పక్షవాతం వచ్చే ప్రమాదముందని తెలిపారు. జాగ్రత్తలు తప్పనిసరి : అనారోగ్యం బారిన పడితే తప్పనిసరిగా డాక్టర్లను సంప్రదించాలని, అప్పటికే వాడుతున్న మందుల వివరాలను వారికి తెలియజేయాలని సూచిస్తున్నారు. అలాగే ఆ మందులను ఇతర ఔషధాలతో కలిపి తీసుకోవచ్చా? ఒక్కో ఔషధానికి ఎంత వ్యవధి ఉండాలి? ఆహార పదార్థాలు, పానీయాలు ఏవైనా తీసుకోవడం మానేయాలా? తదితర సందేహాలు నివృత్తి చేసుకోవాలంటున్నారు. ఔషధాలు వేసుకున్న తర్వాత శరీరంలో అనారోగ్య లక్షణాలు తీవ్రమైనా, ఇతర దుష్ప్రభావాలు కనిపించినా వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలని, వారి సూచన మేరకు అవసరమైతే మందులు వేసుకునే సమయం మార్చాలని పేర్కొన్నారు. వీలైనంత వరకు ఒకే సమయానికి వేసుకోవాలని, రోజుకోసారి వేసే మందుల ప్రభావం 24 గంటలే ఉంటుందని తెలిపారు. ఆ సమయం దాటితే అది పనిచేయవని, ముందుగా వేసుకున్నా ఓవర్ డోస్ అవుతుందని హెచ్చరిస్తున్నారు. ఔషధాలు విడుదల చేసే ముందు సుమారు ఐదు దశల్లో ప్రయోగాలు చేస్తారు. జంతువులపై, తర్వాత క్లినికల్ ట్రయల్స్ చేసి పరీక్షలు విజయవంతమైతే మార్కెట్లోకి విడుదుల చేస్తారు. ఇలా అల్లోపతి, ఆయుర్వేదం ఎవరి విధానం వారు ప్రయోగాల తర్వాతే మందులు అందిస్తారు. కానీ, సోషల్ మీడియా వేదికలుగా అర్హత లేని వారు ప్రచారం చేస్తే ఇది మ్యాజిక్ రెమిడీ చట్టం కిందకు వస్తుంది. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే నకిలీ వైద్యులపై 500 కేసులు నమోదు చేశాం. - డాక్టర్ శ్రీనివాస్, వైస్ ఛైర్మన్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్

### రీల్స్ చూసి మోసపోవద్దు :

అర్హత లేని వారు సామాజిక మాధ్యమాల్లో వైద్యుల అవతారం ఎత్తుతున్నారు. వారిని ఫాలో అయ్యేవారి సంఖ్య వేలల్లో ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో సూచనలు చేసే వ్యక్తి ఆ రంగంలో నిపుణులు అని తెలిస్తే ఆ సూచనలు పాటించడంలో తప్పు లేదని, కానీ ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారనో, ఆ వ్యక్తి ఆకట్టుకునేలా చెబుతున్నారో వైద్య చిట్కాలు పాటించడం చాలా ప్రమాదకరమంటున్నారు. మధుమేహం, అధిక రక్తపోటు, థైరాయిడ్, అధిక బరువు లాంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్నవారు అనర్హులు చెప్పే చికిత్సలు తీసుకుంటూ చివరకు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. పిల్లలకు బలం కోసం ఫలానా పౌడర్ వాడాలని, మలబద్ధకం పోవాలంటే తాము చెప్పినట్టు చేయాలని చెబుతున్న వారి సూచనలు పాటించే తల్లిదండ్రుల సంఖ్య కూడా రోజురోజుకూ పెరుగుతుందని వివరించారు. కొవిడ్ తర్వాత ఆన్?లైన్?లో వైద్య చిట్కాలు పాటించే వారి సంఖ్య పెరిగింది. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొందరు తమ ఛానెళ్లు, ఇన్?స్టా ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజల కోసం ప్రభుత్వం పల్లె దవాఖానాల్లో, పీహెచ్?సీలలో టెలి మెడిసిన్?ను అందుబాటులోకి తెచ్చింది. వైద్యులను నేరుగా సంప్రదించలేని వారు ఇక్కడ సహాయం పొందొచ్చని పేర్కొన్నారు. : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# మీకు రివర్స్ వాకింగ్ తెలుసా?

# ఇలా నడిస్తే ఆరోగ్యానికి మేలు అంటున్న నిపుణులు!





### రివర్స్ వాకింగ్? ఎప్పుడైనా ట్రై చేశారా?

### ఇలా నడిస్తే సూపర్ బెనిఫిట్స్ మీ సొంతం!

ప్రతి ఒక్కరూ సులభంగా చేసే వ్యాయామాల్లో వాకింగ్ ఒకటి. రోజూ కొంత సమయం నడవడం వల్ల శరీరానికి ఆరోగ్యకరమే కాకుండా, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు వాకింగ్ వల్ల షుగర్?, రక్తపోటు, కీళ్ల నొప్పులు లాంటి ఎన్నో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని వివరిస్తున్నారు. అయితే ఇందులో బ్రిస్క్ వాకింగ్, రేస్ వాకింగ్, స్ట్రోల్ వాకింగ్ ఇలా బోలెడన్ని రకాలు ఉన్నాయి. కానీ, మీరెప్పుడైనా రివర్స్ వాకింగ్ ట్రై చేశారా? ఇలా రివర్స్? వాకింగ్ చేయడం వల్ల కూడా కొన్ని ప్రత్యేకమైన ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. రివర్స్ వాకింగ్ అంటే ఏంటి: మనం సాధారణంగా ముందుకు నడుస్తుంటాం. కానీ, అడుగులు వెనక్కి వేస్తూ వ్యతిరేక దిశలో నడవటమే రివర్స్ వాకింగ్. మామూలుగా నడిచేటప్పుడు అడుగు ముందుకు వేస్తే మొదట మడమ భాగం నేలకు ఆనుతుంది. ఆ తర్వాత కాలు మొత్తం నేలపై ఆనుతుంది. కానీ రివర్స్ వాకింగ్‌లో ఇందుకు పూర్తి భిన్నంగా, కాలు వెనక్కి వేసే సమయంలో ఫస్ట్? కాలి వేళ్ల భాగం నేలకు ఆనుతుంది. ఆ తర్వాతే పాదం మొత్తం నేలకు తాకుతుంది. ఇలా ఒక్కో అడుగు వెనక్కి వేస్తూ రివర్స్ వాకింగ్ చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

రివర్స్? వాకింగ్? బెనిఫిట్స్?:

కేలరీలు బర్న్?: సాధారణ నడకకంటే రివర్స్ వాకింగ్‌లోనే ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ ప్రకారం మామూలుగా గంటకు 3.5 మైళ్ల వేగంతో నడిస్తే, 4.3 %వీజు%లు కేలరీలు బర్న్ అవుతాయని తెలిపింది. అదే సమయంలో రివర్స్ వాకింగ్ వల్ల 6.0 లు బర్న్ అవుతాయని వెల్లడించింది. కాబట్టి వేగంగా నడవడం కంటే రివర్స్ వాకింగ్ నిమిషానికి 40% ఎక్కువ కేలరీలు బర్న్ చేస్తుందని పేర్కొంది. ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు: ఈ రివర్స్ వాకింగ్ వల్ల ఆస్టియో ఆర్థరైటిస్, జువెనైల్ రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇది కండరాలను బలోపేతం చేసి మోకాళ్లు, నడుము నొప్పి ఉన్నవారికి ఉపశమనాన్ని అందిస్తుందని చెప్పారు. రివర్స్ వాకింగ్ నడక వేగం, సమతుల్యత మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. స్టెబిలిటీ పెరుగుతుందట: ఈ తరహా వాకింగ్ వల్ల ముఖ్యంగా తొడ వెనక భాగంలోని కండరాలు మరింత బలంగా మారతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా స్టెబిలిటీ, కండరాల మధ్య సమన్వయం మెరుగవుతుందని వివరిస్తున్నారు. ఫలితంగా పడిపోయే ప్రమాదం తగ్గుతుందని, ముఖ్యంగా వృద్ధులకు బాగా ఉపయోగపడుతుందని నేషనల్? ఇన్?స్టిట్యూట్ ఆఫ్ హెల్త్? పరిశోధకులు వెల్లడించారు. కీళ్ల నొప్పులు తగ్గుతాయి: రివర్స్ వాకింగ్ వల్ల కీళ్లపై ఒత్తిడి తగ్గి కండరాలు బలోపేతం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇంకా వెన్ను నొప్పి, మెడ నొప్పి, గాయాల నుంచి త్వరగా కోలుకుంటారని వెల్లడిస్తున్నారు. ఇంకా బ్యాలెన్సింగ్ పెరిగి శరీరాకృతి మెరుగు పడుతుందని నేషనల్? ఇన్?స్టిట్యూట్ ఆఫ్ హెల్త్? పరిశోధకులు అంటున్నారు. ఇలా స్టార్ట్? చేయండి: కొత్తగా రివర్స్ వాకింగ్ ప్రయత్నించేవారు తమకు బాగా తెలిసిన ప్రాంతంలోనే ప్రారంభించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముందుగా నేలపై లేదా ట్రెడ్ మిల్‌పై చిన్న చిన్నగా అడుగులు వెనక్కి వేస్తూ ప్రారంభించాలని సలహా ఇస్తున్నారు. ఆ తర్వాత క్రమంగా కాన్ఫిడెన్స్ పెరిగే కొద్దీ ఎక్కువ దూరం రివర్స్ వాకింగ్ చేయొచ్చని చెబుతున్నారు. సాధారణ వర్కవుట్ పూర్తయ్యాక, లేదా అప్పుడప్పుడూ గ్యాప్ ఇస్తూ ఈ తరహా వాకింగ్ చేయాలనేది సలహా ఇస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే

# పచ్చని పొలాల మధ్య సందడి చేస్తున్న అనుపమ.. ఫోటోలు వైరల్!



అనుపమ పరమేశ్వరన్.. ఒకప్పుడు చాలా సెలెక్టివ్ గా పాత్రలు ఎంచుకుంటూ చాలా పద్ధతిగా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ మలయాళీ ముద్దుగుమ్మకు తెలుగులో భారీగానే ఆఫర్లు వచ్చాయి. దీంతో అమ్మడు రేంజ్ స్టార్ స్టేటస్ కి పెరిగిపోతుందని అందరూ అనుకున్నారు.. కానీ అనూహ్యంగా అనుపమ పరమేశ్వరన్ కి అవకాశాలు తగ్గిపోయాయి. దాంతో కొన్నాళ్లు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఈమె.. మళ్లీ రెట్టింపు వేగంతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇటీవల పరదా అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె.. ఈ సినిమాతో పెద్దగా ఆకట్టుకోలేదు. మళ్ళీ ఇప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో కలిసి 'కిష్కింధపురి' అనే సినిమా చేసింది. ఎన్నో అంచనాల మధ్య వచ్చిన ఈ సినిమా మంచి పాజిటివ్ టాక్ కూడా దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు 'బైసన్' అనే మరో సినిమాలో నటిస్తోంది అనుపమ. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్ ను తన సోషల్ మీడియా ఖాతాలో రిలీజ్ చేస్తూ అభిమానులకు చేరువయ్యే ప్రయత్నం చేస్తుంది. అలాగే మరొకవైపు సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ వరుస ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది ఈ ముద్దుగుమ్మ.



అందులో భాగంగానే తాజాగా అనుపమ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా రెడ్ చుడీదార్ ధరించిన ఈమె.. పచ్చని పొలాల మధ్య పరవశించిపోతూ చూపరులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో మనసును ఉత్సాహపరిచేలా ఫోటోలు షేర్ చేసింది అనుపమ. నిజానికి ఈ మధ్యకాలంలో ఇలాంటి ఫోటోలు షేర్ చేసి చాలా రోజులు అయింది అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా అనుపమ షేర్ చేసిన ఈ ఫోటోలు మాత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అనుపమ కెరియర్ విషయానికి వస్తే.. 'ప్రేమమ్' సినిమాలో చిన్న పాత్ర పోషించిన అనుపమ.. ఈ మలయాళం చిత్రంతోనే తన కెరీర్ ను మొదలుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో నితిన్ హీరోగా, త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అ ఆ సినిమాలో నటించి ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత శతమానం భవతి సినిమా చేసి ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీ అయిపోయింది అనుపమ. మధ్యలో రంగస్థలం సినిమాలో అవకాశం వచ్చిందని ఈమెనే రిజెక్ట్ చేసిందని కొంతమంది లేనిపోని రూమర్స్ క్రియేట్ చేశారు. వాటి వల్ల ఆరు నెలల పాటు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న అనుపమ మళ్లీ అన్నింటిని చక్కబెట్టుకుని వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారింది. అలా సౌత్ లో దాదాపు చాలామంది హీరోలతో నటించి మంచి పేరు దక్కించుకుంది. ఇప్పుడు కం బ్యాక్ లో వరుస





## ముద్దుగుమ్మకు మరో లైఫ్ అండ్ డెత్ మ్యాటర్..!

సినిమా ఇండస్ట్రీలో హీరోలకు, హీరోయిన్స్కి ప్రతి సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కెరీర్ ఆరంభంలో ప్రతి సినిమా విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి, లేదంటే ఫ్లాప్ వచ్చి కెరీర్ మొత్తం నాశనం అయ్యే అవకాశాలు ఉంటాయి. అందుకే కెరీర్ ఆరంభంలో నటీనటుల ఎంపిక సరిగ్గా లేకుంటే మొత్తం కెరీర్ ఎఫెక్ట్ కావడం మనం చూస్తు ఉన్నాం. కెరీర్ ఆరంభంలో రెండు మూడు వరుస హిట్స్ పడితే స్టార్డం దక్కించుకోవడం జరుగుతుంది. అదే కెరీర్ ఆరంభంలో ఫ్లాప్స్ పడితే కెరీర్లో ముందుకు సాగడమే కష్టం అవుతుంది. అందుకే బాలీవుడ్తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ హీరోయిన్స్ కెరీర్ పరంగా నిలదొక్కుకోవాలంటే మినిమం హిట్స్ పడాల్సిందే. కానీ జాన్వీ కపూర్ లక్కీగా పెద్ద హిట్స్ పడకున్నా తన అందంతో పాటు, తన బ్యాక్ గ్రౌండ్ కారణంగా ఇండస్ట్రీలో నెగ్గుకు వస్తున్న విషయం తెల్సిందే. జాన్వీ కపూర్ బాలీవుడ్ ఎంట్రీ శ్రీదేవి నటవారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్కి మంచి ఆరంభం లభించింది. అయితే కమర్షియల్గా బిగ్ సక్సెస్లను దక్కించుకోవడంలో జాన్వీ కపూర్ విఫలం అయింది. అయినా కూడా సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు గుర్తింపు దక్కించుకుంటూ వచ్చింది. జాన్వీ కపూర్ అందంతో ఆకట్టుకోవడంతో సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆ మధ్య వచ్చిన పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. ఆమె కూడా పరమ్ సుందరి విషయంలో చాలా ఆసక్తిని పెంచుకుంది. కానీ నిరాశనే మిగిల్చిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఈమె వరుణ్ ధావన్తో కలిసి 'సన్నీ సంస్కారికి తులసి కుమారి' సినిమాతో రాబోతున్న విషయం తెల్సిందే. సన్నీ సంస్కారికి తులసి కుమారి మూవీ ఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అక్టోబర్ 2న విడుదల కాబోతున్న ఈ సినిమాతో జాన్వీ కపూర్ హిట్ కొట్టే అవకాశాలు ఉన్నాయని నమ్మకంగా ఉన్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన రొమాన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశాలు ఉన్నాయి అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయింది. ఇప్పటికే ఈ సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్ వచ్చింది. ధర్మ నేపథ్యంలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ సినిమాలో విభిన్నమైన ప్రేమ కథలు ఉండబోతున్నాయట. బ్రేకప్ లవ్ స్టోరీలతో పాటు, కొత్త ప్రేమలు ఎలా పుడుతాయి, ఆ సమయంలో భావోద్వేగాలు ఎలా ఉంటాయి అనేది సరదాగా చూపించే ప్రయత్నాన్ని దర్శకుడు చేశాడని మేకర్స్ చెబుతున్నారు. రామ్ చరణ్ పెద్ది మూవీలో జాన్వీ కపూర్ జాన్వీ కపూర్ బాలీవుడ్లో ఇప్పటికే చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తూ వచ్చాయి. పరమ్ సుందరి మాదిరిగా ఈ సినిమా సన్నీ సంస్కారికి తులసి కుమారి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిస్తే జాన్వీ కపూర్ కి హిందీలో ఆఫర్లు తగ్గే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే బాలీవుడ్లో జాన్వీ కపూర్కి ఈ సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అన్నట్లుగా మారింది. కేవలం జాన్వీ కపూర్కి మాత్రమే కాకుండా వరుణ్ ధావన్ విషయంలోనూ ఇదే పరిస్థితి. ఆయన గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అందుకే ఈ సినిమా విషయమై ఆయన ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఉన్నారు. వీరిద్దరికీ ఈ సినిమా ఎంత ముఖ్యమో అనేది సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు నటనలో ప్రతిభ ఉన్న జాన్వీ కపూర్కి ఈ సినిమా, రామ్ చరణ్ తో చేస్తున్న పెద్ది సినిమా హిట్ను అందిస్తాయా అనేది చూడాలి.

# రాణి ముఖర్జీ ఆ గొలుసు వెనుక స్టోరీ

'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన రాణి ముఖర్జీకి ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ దక్కిన విషయం తెల్సిందే. జాతీయ అవార్డ్ను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న రాణి ముఖర్జీ వార్తల్లో నిలిచింది. ఇటీవల ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో జరిగిన కార్యక్రమంలో రాణి ముఖర్జీ పాల్గొన్నారు. ఆ సమయంలో ఆమె ధరించిన చీరతో పాటు, ఆమె మెడలో ధరించిన గొలుసు కూడా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మెడలో ధరించిన గొలుసుపై అదిరా అనే పేరు ఉండటం అందరి దృష్టిని ఆకర్షించింది. చాలా మంది ఆ సమయంలో దాన్ని ఒక డిజైన్గానే భావించారు. సోషల్ మీడియాలో గొలుసుపై అదిరా అక్షరాలను చూసి అంతా కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో కొన్ని రోజుల్లోనే ఆ గొలుసు గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. దాంతో రాణి ముఖర్జీ స్పందించింది. జాతీయ అవార్డ్ దక్కించుకున్న రాణి ముఖర్జీ ప్రతి నటికి నటుడికి జాతీయ అవార్డ్ అనేది లైఫ్ టైమ్ అచీవ్మెంట్ లాంటిది. నాకు జాతీయ అవార్డ్ వచ్చిన సమయంలో చాలా మంది నేను అవార్డ్ను అందుకోవడం చూడాలి అనుకున్నారు. ముఖ్యంగా నా కూతురు అదిరా నేను జాతీయ అవార్డ్ను అందుకోవడంను చూడాలని అనుకుంది. కానీ ఆమె వయసు 14 ఏళ్ల వయసు లోపు ఉండటం వల్ల అక్కడకు రాలేక పోయింది. అవార్డ్ కార్యక్రమంకు 14 ఏళ్లు పూర్తి అయిన వారికి మాత్రమే అవకాశం ఇచ్చారు. అందుకే అదిరా కి అక్కడకు వచ్చే అవకాశం దక్కలేదు. అందుకే అదిరా నేను అవార్డ్ అందుకోవడం చూడలేదు. తను కార్యక్రమంకు రాకపోవడం నాకు చాలా బాధను కలిగించింది. అందుకే తను రాకున్నా తన గుర్తుగా ఏమైనా నా వెంట ఉంటే బాగుంటుంది అనుకున్నాను. అందుకే అదిరా పేరు ఉన్న గొలుసు ధరించాను అంటూ తాజా ఇంటర్వ్యూలో రాణి ముఖర్జీ చెప్పింది. అదిరా పేరుతో ఉన్న గొలుసుతో... అదిరా పేరుతో ఉన్న గొలుసు ధరించడం వల్ల కార్యక్రమానికి నా కూతురు వచ్చినట్లుగా అనిపించింది, చాలా మంది రాణి ముఖర్జీ తన వెంట కూతురును కూడా తీసుకు వెళ్లింది అంటూ సోషల్ మీడియాలో నా గొలుసు గురించి మాట్లాడుకోవడం నేను చూశాను. అవార్డ్ వేడుకలో నేను నా కూతురుతో ఉన్నట్లుగానే అనిపించింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ విషయం గురించి, నా కూతురు గురించి ప్రముఖంగా మాట్లాడుకోవడం వల్ల అదిరా కూడా నాతో పాటు అవార్డ్ వేడుకకి వచ్చినట్లు అనిపించింది అంటూ రాణి ముఖర్జీ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. రాణి ముఖర్జీ తన కూతురుపై ఉన్న ప్రేమను ఇలా చూపించింది. ఆ మధ్య రాణి ముఖర్జీ తన కూతురు ఇండస్ట్రీలో అడుగు పెట్టే అవకాశం ఉంది అంటూ చెప్పుకొచ్చింది అంటూ వార్తలు వచ్చాయి. కానీ తాజా ఇంటర్వ్యూలో మాత్రం అదిరా ఇండస్ట్రీ ఎంట్రీ గురించి స్పందించలేదు. మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే సినిమా.. 2023లో విడుదలైన మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే సినిమాలో రాణి ముఖర్జీ పాత్ర అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ లీగల్ డ్రామాకి ఆషిమా చిబ్బర్ దర్శకత్వం వహించారు. రాణి ముఖర్జీ, అనిర్బన్ భట్టాచార్య, నీనా గుప్తా, జిమ్ సర్భ్ లు నటించారు. ఈ సినిమా అనురూప్ భట్టాచార్య, సాగరికా చక్రవర్తి అనే భారతీయ వలస దంపతుల నిజ జీవిత కథ నుండి ప్రేరణ పొందింది. ఈ సినిమాకు థియేట్రికల్ రిలీజ్ సమయంలో పాజిటివ్ రివ్యూలు వచ్చినప్పటికీ కమర్షియల్గా భారీ వసూళ్లు నమోదు కాలేదు. అయినా కూడా రాణి ముఖర్జీ కి మంచి ప్రశంసలు దక్కాయి. 2025 భారత ప్రభుత్వం ప్రకటించిన 71వ జాతీయ



# రష్మిక థామా ట్రైలర్ వచ్చేసింది!

రష్మిక మందన్న.. నేషనల్ క్రష్ గా గుర్తింపు తెచ్చుకున్న ఈమె ఒకవైపు ఫ్యామిలీ ఓరియెంటెడ్.. మరొకవైపు మాస్ ఓరియంటెడ్ చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది.. అలాంటి ఈమె తాజాగా హారర్ జానర్ లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే బాలీవుడ్ లో ఆమె నటిస్తున్న హారర్ చిత్రం థామా.. ఆయుష్మాన్ ఖురానా హీరో గా నటిస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుంచి వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ అని చెప్పవచ్చు. నిజానికి ఈ బ్యానర్ పై అభిమానులలో ఎప్పటికీ కూడా క్యూరియాసిటీ ఉంటుందని చెప్పాలి. ఎందుకంటే ఈ బ్యానర్ పై ఇప్పటివరకు భేదియా, మూంజ్యా, స్త్రీ వంటి సినిమాలు వచ్చి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నాయి. ఇప్పుడు అదే కోవాలో రాబోతున్న ఈ సినిమాపై కూడా అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా అక్టోబర్ 21న దీపావళి సందర్భంగా విడుదల కాబోతోంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ జోరుగా చేపట్టారు చిత్ర బృందం.. అందులో భాగంగానే హిందీలో ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. భేదియా , మూంజ్యా సినిమాలను కలుపుతూ థామా సినిమాను తెరకెక్కించినట్లు అనిపిస్తోంది. వందల ఏళ్ళ క్రితం యక్షసన్ అనే ఒక వాంపైర్ ఉంటారు. అతను ఒకరి దగ్గర బందీలై ఉంటారు. అతడిని హీరో కలవడంతో హీరోకి కూడా ఆ వాంపైర్ లక్షణాలు వస్తాయి. దాంతో తెలియకుండానే కొన్ని దుష్టశక్తులతో పోరాటం చేస్తూ ఉంటాడు. ఇక ఇలాంటి ఎలిమెంట్స్ తోనే ట్రైలర్ ను కట్ చేయడం జరిగింది. ఇందులో ఆయుష్మాన్ , నవాజుద్దీన్ సిద్ధికి, రష్మిక కనిపించారు. అలాగే హీరో తండ్రిగా పరేష్ రావల్ కామెడీ పాత్ర పోషించినట్లు చూపించారు. అన్ని రకాల ఎలిమెంట్స్ ని యాడ్ చేస్తూ ట్రైలర్ రిలీజ్ చేయడంతో ఇది కాస్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.. అసలే బాలీవుడ్లో ఛావా తర్వాత సికందర్ మూవీ చేసి డిజాస్టర్ ను మూటగట్టుకున్న రష్మిక ఈ సినిమాతో సక్సెస్ అవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. రష్మిక తదుపరి చిత్రాల విషయానికి వస్తే.. అటు తమిళ్లో కాంచన ఫ్రాంచైజీ లో భాగంగా వస్తున్న కాంచన 4 లో కూడా భాగమయ్యింది. అలాగే అట్లీ , అల్లు అర్జున్ కాంబినేషన్లో వస్తున్న సినిమాలో కీలకపాత్ర పోషిస్తోంది. అలాగే రెయిన్బో, ది గర్ల్ ఫ్రెండ్ వంటి చిత్రాలలో కూడా నటిస్తున్న ఈమె మరొకవైపు విజయ్ దేవరకొండ తో కలిసి మూడో సినిమాలో కూడా నటిస్తోంది. దీనికి మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇలా తెలుగు, తమిళ్ , హిందీ అంటూ వరుస పెట్టి చిత్రాలు చేస్తూ మరింత బిజీగా మారిపోయింది రష్మిక. రెండు మూడేళ్లుగా వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటున్న ఈమె.. వచ్చే ఏడాది ఆఖరి వరకు బిజీ షెడ్యూల్స్ తో దూసుకుపోతోంది.




## "వాషి యో వాషి".. ఓజీలో పవన్ పాడిన ఈ పాటకు ఇంత అర్థం ఉందా?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాలలో బిజీ అయిన తర్వాత కూడా అభిమానులను ఆకట్టుకోవడానికి వరుస సినిమాలు చేస్తున్నారు.. అందులో భాగంగానే జ్యోతికృష్ణ డైరెక్షన్లో వచ్చిన 'హరిహర వీరమల్లు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈయన.. ఈ సినిమాతో మిక్స్ టాక్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు సుజీత్ దర్శకత్వంలో ఓజీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సెప్టెంబర్ 25వ తేదీన ఈ సినిమా విడుదలైంది. మొదటి రోజే రూ.150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసి రికార్డు సృష్టించింది. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మించారు. ప్రముఖ కోలీవుడ్ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటించగా.. బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హాష్మీ ఇందులో విలన్ పాత్ర పోషించారు. ఈ పాత్ర చూసిన నెటిజన్స్ కూడా బాలీవుడ్ ఒక గొప్ప నటుడుని ఉపయోగించుకోవడంలో విఫలం అయింది అంటూ కామెంట్లు చేయడం గమనార్హం. మరొకవైపు ఇందులో శ్రేయ రెడ్డి, ప్రకాష్ రాజ్, శుభలేఖ సుధాకర్ , అర్జున్ దాస్, రాజ్ ఇలా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ సినిమా థియేటర్లలో హౌస్ ఫుల్ బోర్డులతో రన్ అవుతున్న నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇకపోతే ఈ సినిమాలో ప్రతి అంశము కూడా అభిమానులను ఆకట్టుకుంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ పాడిన పాట అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు." వాషి యో వాషి" అంటూ సాగిన ఈ పాట బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఇది జపనీస్ సాంగ్ కావడంతో మన తెలుగు వాళ్లకు పెద్దగా అర్థం కాలేదు. కానీ జపాన్ లో మాత్రం ఈ పాట భారీ వైరల్ గా మారింది. దీంతో ఈ లిరిక్స్ కి అర్థం ఏమిటి? అని నెటిజన్స్ ఆరా తీయగా.. ఈ పాట లిరిక్స్ కి సంబంధించిన మీనింగ్ తాజాగా బయటకు రావడంతో ఇంత అద్భుతమైన లిరిక్స్ తెలుగులో కూడా పెట్టి ఉంటే బాగుండేది అంటూ కామెంట్లు చేస్తున్నారు. లిరిక్స్ విషయానికి వస్తే.. ఈ జపనీస్ హైకూ ను చెప్పడానికి ముందు పవన్ కళ్యాణ్ విలన్ ఓమీకి వార్నింగ్ ఇస్తాడు." ఓమీ.. ఓ మై డియర్ ఓమీ.. ఎగిరెగిరి పడుతున్నావ్.. నీలాంటి వాడిని ఎలా నేలకు దించాలో నాకు బాగా తెలుసు. చిన్నప్పుడు నా గురువు చెప్పిన కథ చెబుతాను.. విను" అంటూ వాషి యో వాషి అనే పాటను పాడతాడు పవన్ కళ్యాణ్.. ఇక ఆ పాటకు అర్థం ఏమిటి అనే విషయాన్నికొస్తే.. "గద్దా ఓ గద్దా.. నువ్వు అడవి గద్దని చంపాలి అంటే.. ముందు దాన్ని రెక్కలు తెగ నరకాలి. అది నేల మీద పడ్డాక దాని కళ్ళు పీకేయాలి. ఒక్కసారి అది గుడ్డిదైతే ఎటు పోవాలో దానికి తెలియదు. అప్పుడు దాని కాళ్లు నరికితే ఇక ఎప్పటికీ కదల్లేదు. అప్పుడు దాని రాకాసి గుండెను బయటకు లాగాలి .. గద్దా ఓ గద్దా" అంటూ జపనీస్ హైకూకి తెలుగు అర్థం వెతికేశారు నెటిజన్స్. ప్రస్తుతం ఈ లిరిక్స్ ఇప్పుడు తెలుగులో కూడా ఆకట్టుకుంటుంది